


# సర్వం సిద్ధం

నేటి నుండి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు ప్రారంభం

16వ పేజీలో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 13, డిసెంబర్ 2023 | 16 పేజీలు




## నా గెలుపు లక్షలాది మంది..

# ఆకాంక్ష

2లో..

ఖమ్మం, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన లక్షలాది మంది ఉద్యమ పార్టీ తరుపున తాను గెలవాలని కోరుకున్నారని వారి ఆకాంక్షే కొత్తగూడెంలో నా గెలుపు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. చట్ట సభలలో ప్రజా సమస్యలపై వారి గొంతుక వినిపిస్తానన్నారు. మంగళవారం కూనంనేని సాంబశివరావు గెలుపును పురస్కరించుకొని విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక ఎంబి గార్డెన్స్‌లో అభినందన సభ జరిగింది. శ్రీశ్రీ విగ్రహం నుంచి ప్రారంభమైన మోటార్ సైకిల్ ర్యాలీ రోటరీనగర్, ఇల్లందు

- అసమానత్వం ఉన్నంతకాలం పోరాటం తప్పదు
- చట్ట సభల్లో ప్రజల గొంతుకనవుతా : కూనంనేని
- ఖమ్మంలో భారీ విజయోత్సవ ర్యాలీ, ఎంబి గార్డెన్‌లో విజయోత్సవ సభ



# సంతలో.. కేటుగాళ్లు



- గొర్రెల వ్యాపారులను బురిడీ కొట్టించిన వైనం
- భూమిలో దాచిపెట్టిన డబ్బును చూపించి మోసం
- రూ.2 కోట్లు ఎరగా చూసించి రూ.40 లక్షలు తస్కరణ
- పక్కా ప్లాన్‌తో తెల్లకాగితాల కట్టలు ఇచ్చిన కేటుగాళ్లు
- లబోదిబో మంటున్న గొర్రెల వ్యాపారస్తులు
- కేసు నమోదు - పూర్తి విచారణ జరుపుతున్నాం : లక్ష్మీదేవిపల్లి ఎస్సై సంతోష్

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:

"కొన్ని సన్నివేశాలు సినిమాల్లో చూసినట్లే అనిపిస్తాయి... అచ్చం సినిమాల్లో చూపిన విధంగానే బయట కూడా పథకాన్నిరచించి మోసాలకు పాల్పడుతున్నారు. కొందరు దానిని ఫాలో అవుతుంటారు... సినిమాకి మించి మరి గొర్రెల వ్యాపారస్తులని బురిడీ కొట్టించారు కొందరు




2లో..

## డబ్బులిచ్చి కొనుక్కున్న వర్కులు..

# కృష్ణార్పణం

- కమీషన్ల కాంట్రాక్టర్లు నిండా మునిగారు
- మితిమీరి అంచనాలేసిన ఇంజనీర్లకు చెక్
- బిఆర్ఎస్ మంజూరీ ఇచ్చిన టెండర్లపై సమీక్ష
- రూ.500 కోట్ల ప్రజాహిత పనుల ప్రగతి ప్రశ్నార్థకం

అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఎన్నికలకు ముందు మునుపటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇబ్బడిముబ్బడిగా మంజూరు ఇచ్చిన పలు ప్రజాహిత పనులు-వాటి టెండర్ వ్యవహారాలపై కాంగ్రెస్ సర్కార్ కొరడా ఝుళిపించేందుకు సర్వం సిద్ధం చేసింది. దీనికోసం ప్రతీ నియోజకవర్గ స్థాయిలో ఒక ప్రత్యేక విభాగం పనిచేయనున్నది. పంచాయతీరాజ్-ఇరిగేషన్-ఆర్అండ్‌బి-ఐటిడిఎ వంటి ప్రధాన డిపార్ట్‌మెంట్లలో వచ్చిన రహదారులు, చెక్‌డ్యాంలు, సిసిరోడ్లు, పలుమైనర్ ట్యాంకుల మరమ్మతులు., వంటి అంశాల్లో వాటి వాస్తవిక ఆర్ధిక అంచనాలకు విరుద్ధంగా గరిష్ఠంగా 10నుంచి 15 శాతం దాకా ఎక్సెస్ చూపి ప్రజాధనాన్ని పెద్దఎత్తున లూఠీ చేయడానికి కుట్ర జరిగినట్లు ప్రస్తుత నాయకులు అనుమానిస్తున్నారు. అందుకనే ఏవైతే టెండర్లు పూర్తయ్యాయో, అవి అసలు ఎవరికి వచ్చాయి ? నిజంగా ఈ టెండర్

# ముక్కోటి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

- గోదావరిలోకి వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలి
- రెండు లక్షల లడ్డూలను సిద్ధం చేయండి
- ఈ నెల 18లోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

9లో..





9వ పేజీలో...

## వన సంరక్షణ యాప్‌పై సిబ్బందికి అవగాహన

-దుమ్ముగూడెం రేంజ్ కార్యాలయాన్ని సందర్శించిన ఎఫ్‌డీవో



8వ పేజీలో...

## ఈకేవైసీ కోసం మహిళల పడిగాపులు

- రూ.500కే గ్యాస్ వస్తుందని వైరల్ అవుతున్న వదంతులు

# నా గెలుపు లక్షలాది మంది ఆకాంక్ష

**(మొదటి పేజీ తరువాయి..)**

క్రాస్‌రోడ్డు, జడ్పీ సెంటర్, మయూరిసెంటర్, కొలువ ఒడ్డు, ఎఫ్‌సిఐ బైపాస్ మీదుగా ఎంబి గార్డెన్స్‌కు చేరుకుంది. ర్యాలీ మార్గంలో శ్రీశ్రీ, జ్యోతిరావుపూలే, అంబేద్కర్, నల్లమల గిరిప్రసాద్ విగ్రహాలకు కూనంనేని, సిపిఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ పదేళ్ళ టిఆర్ఎస్ పాలన చూసిన తరువాత ఎలాగైనా ఈ దుర్మార్గపు పాలనను అంతం చేయాలని ప్రజలు భావించారన్నారు. కమ్యూనిస్టు పార్టీ భావజాలం అధికంగా ఉన్న ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి ఏకపక్ష విజయం లభించిందన్నారు. కాంగ్రెస్, సిపిఐ పొందికతతో సానుకూల ఫలితాలొచ్చాయన్నారు. ఒక స్థానం తీసుకొని పొత్తు కుదుర్చుకునే విషయంలో కొత తటపటాయించాము కాని కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ అభిమానులు, శ్రేయోభిలాషులు చట్ట సభల్లో కమ్యూనిస్టు గొంతుక కావాలంటే తప్పదని సూచించారని వారి ఆకాంక్షలకనుగుణంగానే ఫలితం వచ్చిందని కూనంనేని తెలిపారు. సిపిఐ సైతం మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని బలపరిచిందని, సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారామ్ ఏచూరి కాంగ్రెస్‌ను బలపరిచే విషయాన్ని బహిరంగానే వెల్లడించారన్నారు. ఓట్లు తగ్గిన భావజాలం పదిలమేనని కమ్యూనిస్టుల శక్తిని మారిన ఎన్నికల రాజకీయాలలో ఓట్లతో పోల్చవద్దని కూనంనేని సూచించారు. కమ్యూనిస్టులెప్పుడు రాజకీయ వృత్తిని పవిత్రంగానే చూస్తారని పదవుల కోసం, ఆర్థిక వ్యవహారాల కోసం రాజకీయాలు చేయరని, ప్రజల పక్షానే రాజకీయాలు చేస్తారన్నారు. రాజకీయాలంటే ఏహ్యాభావం కలుగుతుందన్నారు. అందుకే కమ్యూనిస్టు పార్టీ దామాషా ప్రాతిపదికన ఎన్నికలు జరగాలని డిమాండ్ చేస్తుందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలతో పాటు ప్రజలు ముఖ్యంగా కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం, ప్రజాపంథా, టిజెఎస్ పార్టీల కార్యకర్తలు గెలుపు కోసం కృషి చేశారన్నారు. ఈ గెలుపు చీకట్లో వెలుగు రేఖల వామపక్ష ఉద్యమానికి కనిపించిందని అందుకే సంబురాలు జరుపుకుంటున్నారన్నారు. ప్రజాప్రతినిధిగా కమ్యూనిస్టు పార్టీ శాసనసభ్యునిగా ఎప్పుడు తప్పు చేయనని కూనంనేని స్పష్టం చేశారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. బాధ్యతాయుతమైన విపక్షంగా పనిచేస్తామని, ప్రజల పక్షాన నిలబడతానని కూనంనేని తెలిపారు. కూనంనేనిని సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, వివిధ సంఘాలు, సంస్థలు, పలువురు ప్రముఖులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు కూరపాటి వెంకటేశ్వరరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేషన, కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, సిపిఐ జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**భారీ ర్యాలీ :**

సాంబశివరావు విజయోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో చేరుకున్న సిపిఐ కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. శ్రీశ్రీ సర్కిల్ నుంచి కాలువ ఒడ్డు వరకు వైరా రోడ్డు మొత్తం అరుణావరణాన్ని పులుముకుంది. ఎటు చూసినా ఎర్రజెండాల రెపరెపలే కనిపించాయి. కార్యకర్తల నినాదాలతో పురవీధులు ప్రతిధ్వనించాయి. శాసనసభ్యునిగా ఎన్నికైన తొలిసారి ఖమ్మం జిల్లాకు వచ్చిన కూనంనేనిని పలువురు అభినందించారు. ఇండియన్ లాయర్స్ అసోసియేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్, చాంబర్ ఆఫ్ కామర్స్, గ్రానైట్ అసోసియేషన్, కాంగ్రెస్, సిపిఎం, టీడీపీ, వివిధ పార్టీల నేతలు, ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. పట్టణ ప్రముఖులు డాక్టర్ పి. గోర్కీ, చెరుకూరి కృష్ణమూర్తి, చిన్ని కృష్ణారావు, వేజర్ల సురేష్, నవీన్, పోట్ల మాధవరావు, గరికపాటి వెంకట్రావు, ఉప్పల వెంకటరమణ, డాక్టర్ యలమంచలి రవీంద్రనాథ్, డాక్టర్ బాగం కిషన్‌రావు, డాక్టర్ జి. వెంకటేశ్వరరావు, డాక్టర్ సి. భారవి, ఎస్.టి.యు నాయకులు సామినేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులిచ్చి కొనుక్కున్న వర్కులు కృష్ణార్పణం

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రక్రియ పారదర్శకంగా సాగిందా లేక "లాలూచీ" పడి నిబంధనలకు తూట్లు పొడిచారా అనే కోణంలో కూడా అధ్యయనం చేయనున్నట్లు తెలిసింది. అవసరమైతే పనులను ఆపేసి ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని కూడా ఆలోచిస్తున్నారట. అంతా సవ్యంగా ఉంటేకనుక సదరు కాంట్రాక్టర్ ఏ రాజకీయ పార్టీవాడైనా వివక్ష చూపరాదని, తేడాలు కనిపిస్తే మాత్రం ఎట్టిపరిస్థితుల్లో వదలిపెట్టేది లేదని కూడా యోచిస్తున్నట్లు సమాచారం. రెడ్డిగూడెం సమీపంలోని గుండేటివాగు ప్రాజెక్ట్‌కి ఇటీవలి మిషన్‌కాకతీయలో రూ.1.40కోట్లతో మరమ్మతులు చేశారు. అప్పట్లోనే ఇందులో పనులేవీ చేయకుండానే నిధులు భోంచేసినట్లు తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పుమన్నాయి. అలాంటిది మళ్ళీ ఇదే చెరువుకి తిరిగి తాజాగా రూ.కోట్ల నిధులను మంజూరుచేసి, తూతూమంత్రంగా పనులు చేస్తున్నారనే ఆరోపణ జిల్లా మంత్రులదాకా చేరినట్లు చెబుతున్నారు. దీనిపై వారు చాలా సీరియస్‌గా ఉన్నారని తెలిసింది. అంతే కాకుండా ఇదే ఇరిగేషన్ శాఖలో నారాయణపురం వద్ద మంజూరైన చెక్‌డ్యాం ని కూడా ఎన్నికలముందు తప్పుడు మార్గంలో ఇదే మండలానికి చెందిన ఓ రాజ్యాంగేతర శక్తికి కట్టబెట్టాలని విఫలయత్నం చేసిన ఉదంతాన్ని కాంగ్రెస్ పెద్దలు అమాత్యుల దృష్టికి తీసుకువెళ్ళారట. అనేక గ్రామాల్లో ఐటిడిఎ-పంచాయతీరాజ్ శాఖలు నేతృత్వం వహిస్తున్న "గ్రామ పంచాయతీ భవన నిర్మాణాల" నాణ్యత చాలా ఘోరంగా ఉన్నదనే విమర్శలున్నాయి. దీనికోసం ప్రభుత్వం నుంచి విడుదలయ్యే నిధుల్లో 50శాతం దాకా కాంట్రాక్టర్లు-కొందరు స్థానిక ప్రతినిధులు కలిసి దోచుకుని, ఆపైన ఏదో మొక్కుబడిగా నిర్మాణాలు చేశామనిపించుకుంటున్నారని ఫిర్యాదులున్నాయి. మన ఊరు మనబడి పథకంలోనైతే అసలు పనులే చేయకుండా ప్రభుత్వ సొమ్ములను కాజేశారనే అపప్రద మూటగట్టుకున్నారు. ఎన్నికలముందు పోలింగ్ స్టేషన్ల పరిశీలన సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంకా ఆల కూడా దీనిపై తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్త ం చేశారు. ఈ పనులు చాలా హీనంగా ఉన్నాయని వారు పెదవి విరిచిన సంగతి గుర్తుండే ఉంటుంది. ఇలా ఒకటికాదు ప్రతీ దాంట్లోనూ కమీషన్ల దందా తప్ప ఎక్కడా పనుల నాణ్యతలేదనే ఆరోపణలు నానాటికీ తీవ్రతరమవుతున్నాయి.

**డబ్బులిచ్చి కొనుక్కున్న వర్కులు కృష్ణార్పణం :**

ఇదిలా ఉండగా ఎన్నికలముందు మునుపటి సర్కార్ ప్రతీ నియోజకవర్గంలోని ప్రధాన డిపార్ట్‌మెంట్లలో పైన పేర్కొన్న ప్రజాహిత పనుల మంజూరీ ఇచ్చింది. ఐతే ఇక్కడ చాలా బాధాకరమైన విషయం ఏమంటే., కొందరు కాంట్రాక్టర్లు ముతా కట్టి-ముఖం మీద బిఆర్ఎస్ ముద్రలు వేయించుకుని చెలరేగిపోయారనే ఆరోపణలున్నాయి. వీరంతా ఆయా శాఖల ఉన్నతాధికారులకు ముందుగానే 5శాతం ముడుపులు అడ్వాన్సులుగా చెల్లించుకుని మరీ., వర్కులు తెచ్చుకున్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఈ పర్యవసానంలో రూ.పాతిక ముప్ఫయి కోట్ల రూపాయలు చేతులు మారినట్లు చెబుతున్నారు. అంటే ముందుగానే డబ్బులిచ్చి వర్కులు కొనుక్కున్నారన్నమాట. ఈ లావాదేవీలన్నీ పోనుకూడా ఆయా పనుల్లో డబ్బులు మిగలాలి కాబట్టి వాస్తవ అంచనాలకు మించి అదనపు ఎస్టిమేషన్లు వేశారనే ఆరోపణలు షరామామూలే. అంటే "ఎవరెవరో కలిసి ఊళ్ళు పంచుకున్నారంటారు కదా" అలా అన్నమాట. ఐతే ఇక్కడొక అనుమానం కలుగవచ్చు. ఎన్నికలు చాలా దగ్గరగా ఉన్నాయికదా రేపొద్దున్న బిఆర్ఎస్ సర్కార్ పోతే ఏంటి పరిస్థితి అని అనుకోవచ్చు. ఐతే ఈ వర్కులు కొనుగోలుచేసిన కొందరు కాంట్రాక్టర్లు మాత్రం అలా అనుకోలేదు. ఖచ్చితంగా మన కెసిఆర్ సారే వస్తారు ఇందులో సందేహం లేదనుకున్నారు. అంతే కాదు ఒకవేళ అశ్వారావుపేటలో జారె.ఆదినారాయణ గెలిచినా., ఎలాగూ పైన మనదందానే కదా., నెల తిరక్కముందు ఈ ఎంఎల్ఎ కూడా మనపార్టీలోకే వచ్చేస్తారు. మనకే "డబుల్‌దాడి" అనుకున్నారు. కానీ విధి వ క్రించింది. అంచనాలు తల్లకిందులయ్యాయి. కోట్లు పెట్టి కొన్న వర్కుల ప్రగతి ఇప్పుడు ముందుకు వెళ్ళేలా లేదు. బిల్లులేవీ ఇప్పట్లో విడుదల అయ్యే పరిస్థితి కనిపించడంలేదు. ప్రతీదీ సమీక్ష జరిగిన తరువాత మాత్రమే ముందుకు కదులుతుంది. ఎన్నికల్లో కాంగ్రెస్‌ని కించపరిచిన వారెవరో కూడా ఆలోచించాలనే ప్రతిపాదన కూడా వచ్చినట్లు తెలిసింది. ఈపర్యవసానాలతో కొనుగోలు దారుల నెత్తిన పిడుగులు పడినట్లే. కోట్లు పెట్టి కొనుగోలు చేయడం, ప్రజాహిత పనులకు వీళ్ళ వారసత్వ ఆస్తి మాదిరి చేజిక్కించుకోవడం, లంచాలిచ్చారు కాబట్టి అంచనాలు పెంచేసి ప్రభుత్వం సొమ్ములను కొల్లగొట్టాలనుకోవడం వంటి అక్రమాలు ఇక చెల్లవని కొత్త సర్కార్ సూచన ప్రాయంగా చెప్పేసింది. ఈమేరకు ప్రతీ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులకు కఠిన మార్గదర్శకాలు ఇస్తారట. ఇవన్నీ నిజమే అయితే మాత్రం అవినీతికి ఖచ్చితంగా అడ్డుకట్ట వేయాల్సిందే. అలా కాకుండా కాంట్రాక్టర్ల పక్షాన నిజాయతీ ఉంటేకనున పార్టీల కతీతంగా వారిని ఆదుకోవాల్సి ఉంటుంది. తప్పులు జరిగినప్పుడు మాత్రమే కళ్ళాలు వేయాలి తప్ప ప్రతీదాన్నీ రాజకీయం చేయడం తగదు. కాకపోతే చిన్న చిన్న కాంట్రాక్టర్లు మాత్రం ఈ ఎపిసోడ్‌లో నలిగిపోక తప్పేలా లేదు. వారికి కూడా బిల్లులు చెల్లించే పరిస్థితి ఉండదు. అశ్వారావుపేట సెంట్రల్ లైటింగ్ పనులమీద మాత్రం ఓ అమాత్యుని ప్రత్యేక దృష్టి ఉన్నది. వాటి సంగతులు సీరియల్‌గా ఇవ్వడం జరుగుతుంది.

# సంతలో కేటుగాళ్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

కేటుగాళ్లు...మసి పూసి మారెడు కాయ చేసిన చందంగా... తాము చూపించిందంతా డబ్బే అని నమ్మబలికించారు...కొండ నాలుకకు మందు రాస్తే ఉన్న నాలుక ఊడిన చందంగా... కొండను తవ్వి ఎలుకను పట్టుకున్నట్లుగా ప్రస్తుతం ఈ వ్యాపారస్తుల తీరు మారిందంటూ చెప్పక తప్పదు ఎందుకంటే అప్పనంగా... అసలు ఎలాంటి కష్టపడకుండానే రూపాయి పెట్టుబడికి మూడు రూపాయలు లాభం వస్తుందని ఆశపడితే ఇలానే ఉంటుందని... ఇలానే జరుగుతుందని చెప్పక తప్పడం లేదు... ఎంతో చాకచక్యంగా వారి అమాయకత్వాన్ని... ఆసరాగా చేసుకొని మోసం చేశారంటూ వారు ఏ మేరకు ఆలోచనలు చేసి ఇంతలా బురిడీ కొట్టించారో అర్థమవుతోంది. ఈ ఘటన గురించి పూర్తిగా తెలిసిన వారు అందరూ దొంగలే అని చెప్పక తప్పదు.

సూర్యాపేట జిల్లా మిర్యాల గ్రామానికి చెందిన బోయిన బచ్చయ్య తండ్రి లింగయ్య (గొర్రెల వ్యాపారి)తో పాటు అతని బంధువులు ముగ్గురు వ్యక్తులు సంతలో గొర్రెలను విక్రయించేందుకు సంతకు రాగా కేటుగాళ్లు వారిని బురిడీ కొట్టించి వారి వద్ద ఉన్న గొర్రెలను తమకు ఇస్తే మా గ్రామం సాటివారిగూడెంకు వచ్చిన తర్వాత కొంత డబ్బును అధనంగా ఇస్తామని నమ్మబలికించి అట్టి గొర్రెలను కొనుగోలు చేస్తారు.. కేటుగాళ్లు గొర్రెలతో పాటుగా ఆ ముగ్గురిని జిల్లాలోని యర్రగుంట అటవీ ప్రాంతానికి తీసుకొచ్చి భూమిలో దాచి పెట్టిన డబ్బును వ్యాపారస్తులకు చూపించి ఆ డబ్బులో కొంత వరకు తీసుకొని మిగిలిన డబ్బును ఆన్‌లైన్ ద్వారా నగదును చెల్లించమని కోరగా అట్టి వ్యాపారస్తులు చెల్లించారు. ఇంతటి వరకు సజావుగానే ఉన్న ఈ కేటుగాళ్లు మళ్లీ వారికి ఫోన్ చేసి మాకు రూ.2 కోట్ల నగదు దొరికిందని, ఆ డబ్బును తీసుకున్నప్పుడు మాలో ఒకడికి దెబ్బలు తగిలాయి. ఆ డబ్బులు మేం ముట్టకూడదని చెప్పారు. బయటి వారు ఎవరైనా తీసుకొవచ్చని అంటే ఆ డబ్బులు మీకు ఇస్తున్నాం. ఆ డబ్బులు మాకు అవసరం లేదు. దానివల్లే మాకు ఇబ్బందులు వస్తున్నాయి. మీరు రూ.50 లక్షలు ఇచ్చి ఆ డబ్బులు తీసుకెళ్లండి అంటూ నమ్మబలికారు. మావద్ద రెండు కోట్ల రూపాయల డబ్బు ఉందని, మాకు రూ.40 లక్షలు చెల్లించి ఆ డబ్బులు మీరు తీసు కెళ్లండి అని ఆ వ్యాపారస్తులకు చెప్పడంతో వారు ఆశపడి ఇంట్లో ఉన్న బంగారం బ్యాంకులో తాటకట్టు పెట్టి మరి కొంత నగదును అప్పు తెచ్చి రూ.40 లక్షలు సిద్దంగా ఉన్నాయని కేటుగాళ్లకు సమాచారం ఇచ్చారు.

అదే అదునుగా భావించిన కేటుగాళ్లు ఒక సమయమును చెప్పి ఆ రోజు రమ్మని నమ్మబలికించారు. ఆ గొర్రెల వ్యాపారస్తులు వచ్చే సరికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం అటవీ ప్రాంతంలో పక్కా ప్లాన్ వేసుకొని డబ్బులు మాదిరిగానే తెల్ల కాగితాలను కట్టలు కట్టలుగా పేర్చి బస్తాలు కట్టిపెట్టి ఆ బస్తాలు రెండు కోట్ల రూపాయలు ఉన్నాయని మాయమాటలు చెప్పి ఆ వ్యాపారస్తుల దగ్గర రూ.40 లక్షల నగదును తీసుకొని ఆ కట్టల బస్తాను వ్యాపారస్తుల కారులో వేసి కేటుగాళ్లు వెళ్లిపోయారు. కొంత దూరం వెళ్లిన తర్వాత ఆ బస్తాలో మూట విప్పి వ్యాపారస్తులు చూడగా ఖాళీ తెల్లని కాగితాల కట్టలు దర్శనం ఇవ్వడంతో మోసపోయామని గ్రహించి లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటికే వ్యాపారస్తులు రహస్యంగా సెల్‌ఫోన్ కెమేరాలలో అక్కడ జరిగిన సన్నివేశాన్ని వీడియోలో రికార్డు చేయడంతో ఆ వీడియోని పోలీసులు చూపించడం, వీడియోలో ఉన్న వ్యక్తులు జిల్లాలోని నాగిరిపేట గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కాగా, మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన మరో వ్యక్తిగా గుర్తించినట్లుగా తెలుస్తోంది. లక్ష్మీదేవిపల్లి మండలంలో ఎస్సై తన బృందంతో కేటుగాళ్లను అదుపులోకి తీసుకునేందుకు వారి గ్రామాలకు వెళ్లే సరికి వారు పరారీలో ఉండగా వారిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు వివిధ బృందాలుగా విడిపోయినట్లు సమాచారం.

**– పూర్తి విచారణ జరుపుతున్నాం... : ఎస్సై సంతోష్, లక్ష్మీదేవిపల్లి**

గొర్రెల వ్యాపారుల వద్ద నుంచి రూ.40 లక్షలు తస్కరించిన ఘటనపై కేసు నమోదు చేశాం. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ జరుపుతున్నాం. గొర్రెలు అమ్ముతామని చెప్పి రూ.40 లక్షలు తీసుకొని తమ ఊరికి వచ్చిన తర్వాత డబ్బులు లేవని, గొర్రెలు కూడా లేవని, నష్టపరిహారంగా రూ.2 కోట్లు ఇస్తామని చెప్పి చిత్తుకాగితాలు ఇస్తారు. లక్ష్మీదేవిపల్లి మండలం సాటివారిగూడెంలో ఈ ఘటన జరిగింది. మొత్తం ఆరుగురిపై కేసు నమోదైంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అన్ని విషయాలు త్వరలోనే వెల్లడిస్తాం. గతంలో తాను అశ్వాపురంలో పనిచేసిన సమయంలో ఇలాంటి సంఘటనే చోటు చేసుకుంది. మరలా లక్ష్మీదేవిపల్లి మండలంలో కూడా ఇలాంటి సంఘటన జరగడం ఆశ్చర్యానికి గురి చేసింది. దీని వెనుక చాలా మంది హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా కేసును పూర్తిగా చేదిస్తాం.

# అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను సిఎం దృష్టికి తీసుకెళతాను

వైరా,డిసెంబర్12,(ప్రభాతవార్త):
అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరగడానికి కృషి చేస్తానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హామీ ఇచ్చారు. మంగళవారం అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర నాయకులు కూనంనేని సాంబశివరావును ఖమ్మంలో కలిసి తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అగ్రిగోల్డ్ బాధితులు అందరికి డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని, అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించడానికి ప్రయత్నం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితులు 5లక్షల మంది ఉన్నారని, అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తుల విలువ సుమారుగా రూ.1000కోట్లు ఉంటుందని, అగ్రిగోల్డ్ బాధితులకు



చెల్లించాల్సింది కేవలం రూ.500కోట్లు మాత్రమేనని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను స్వాధీనం చేసుకొని బాధితులకు డబ్బులు చెల్లిస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అగ్రిగోల్డ్ సంస్థ ఆస్తులను స్వాధీనం చేసుకొని బాధితులకు డబ్బులు చెల్లించే విధంగా చూడాలని, అగ్రిగోల్డ్ సమస్యను నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర నాయకులు నల్లబోలు సునీత, ఎన్.అనసూర్య, పుప్పాల, రాజకుమారి, మునగంటి వీరబ్రహ్మాచారి, పుచ్చకాయల రాంబాబు, ఎస్‌డి.పాషా, వి.రాజు, కె.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షమే సిపిఎం లక్ష్యం: కృష్ణ

కామేపల్లి, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):
ప్రజల పక్షమే సిపిఎం పార్టీ లక్ష్యమని ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యులు దుగ్గి కృష్ణ అన్నారు.రాష్ట్రంలో ఒంటరిగా పోటీ చేసి బలమైన పార్టీగా నిలబడింది కూడా సిపిఎం పార్టీ మాత్రమేనని అన్నారు.పార్టీ కామేపల్లి మండల జనరల్ బాడీ సమావేశం మండల కేంద్రంలోని గుండా బిక్షారెడ్డి భవనంలోని బాగం నాగయ్య మీటింగ్ హాల్లో సీనియర్ నాయకులు విజంజ నాగభూషణం అధ్యక్షతన మంగళవారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన దుగ్గి కృష్ణ మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమేనని, ప్రజలపక్షాన



నిలబడి పోరాటాలు చేసేది నిలబడేది సిపిఎం ఒక్కటే నన్నారు.మతోన్మాద బిజెపిని గద్దె దించడమే సిపిఎం ధ్యేయం అన్నారు.ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు నీతి నిజాయితీకి కట్టుబడి నిబద్ధతగా పనిచేశారు అని అన్నారు.వారందరికీ



ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు.ఎవరు కూడా అధైర్యపడవలసిన అవసరం లేదని అందరికీ అండగా ఉంటామని అన్నారు.ఈ సమావేశంలో కామేపల్లి మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి, మండల కమిటీ సభ్యులు గుండా వెంకటరెడ్డి, బాధవత్ శ్రీను, అడవ ఉపేందర్, కిన్నెర రామచంద్రయ్య, బాల బాల కృష్ణ, ఉపతల వెంకన్న, కాటినేని కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చల్లా రంగయ్య మృతి పార్టీకి తీరని లోటు

తల్లాడ, డిసెంబర్ 12, (ప్రభాతవార్త)
చల్లా రంగయ్య మృతి పార్టీకి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం తల్లాడలో చల్లా రంగయ్య స్వగృహంలో భౌతిక కాయాన్ని ఆయన సందర్శించి, ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్న రంగయ్య ఎస్ఎఫ్‌లో డివైఎఫ్‌ఐలో, ప్రజా నాట్యమండలిలో పనిచేసి, పార్టీలో వివిధ పదవులలో పూర్తి కాలం కార్యకర్తగా పనిచేశారని, 1995 నుంచి 2000 వరకు తల్లాడ మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడిగా మండల ప్రజలకు, ప్రజాప్రతినిధిగా సేవ చేశారని గుర్తు చేశారు. నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యురాలు మాచర్ల భారతి,





బొంతు రాంబాబు, జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్, తాతా భాస్కర్‌రావు, తాళ్ళపల్లి కృష్ణ, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, పులి వెంకట నర్సయ్య, సాయిన్ని కృష్ణయ్య, పులి వెంకట నర్సయ్య, సాయిన్ని ప్రకాశరావు, కళ్యాణపు కృష్ణయ్య, గుంటుపల్లి వెంకటయ్య, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, రాజబోయిన సైదులు, అయిలూరి కోటిరెడ్డి తదితరులు ఉన్నారు.

***రూ. 10 వేలు ఆర్థిక సహాయం...***

రంగయ్య కుటుంబ సభ్యులకు సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షుడు నారపోగు వెంకట్ రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రంగయ్య కుటుంబానికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా ఉంటారని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు చల్లా రంగయ్య పార్థీవదేహానికి నివాళులర్పించారు.

## సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

తల్లాడ, డిసెంబర్ 12, (ప్రభాతవార్త)
సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ అన్నారు. మంగళవారం తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించిన ఆశా కార్యకర్తల సమావేశంలో రత్నమనోహర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నీటి నిల్వలలో ఉండే దోమలు వృద్ధి చెందే అవకాశముందని, కావున ప్రతి రోజు తమ పరిధిలోని గ్రామాలలో డి వాటరింగ్ కార్యక్రమాలు



చేయాలని తెలిపారు. అలాగే గ్రామ ప్రజలకు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అపరిచిత వ్యక్తులతో లైంగిక సంబంధాలు పెట్టుకోవద్దని ఒకరు వాడిన సిరంజిలను ఇంకొకరు వాడుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె దవఖానా వైద్యులు, సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వివిధ దేవాలయాలలో చోరీలు



నేలకొండపల్లి, డిసెంబర్ 12 (ప్రభాతవార్త):
ఇటీవల నేలకొండపల్లి మండలంలో వరుసగా జరుగుతున్న దొంగతనాలతో ప్రజలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. తాజాగా నేలకొండపల్లి లోని కట్టలమ్మ చెరువు వద్ద గల పెద్దమ్మతల్లి దేవాలయంలోని హుండిని గుర్తు తెలియని దొంగలు పగులగొట్టి చోరీకి పాల్పడిన సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. అలాగే, కొరట్లగూడెం గ్రామంలోని సమ్మక్క,సారక్క దేవాలయం లోని అమ్మవారి కళ్ళను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకు పోయారు. ఈ సంఘటనల పై ఆయా దేవాలయాల నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేలకొండపల్లి పోలీసులు సంఘటనా స్థలాలకు చేరుకుని విచారించి కేసులు నమోదు చేశారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన షేక్ ముబీన్



కొణిజర్ల,డిసెంబర్12,(ప్రభాతవార్త):
పాఠశాల క్రీడలు అండర్14 విభాగంలో ఈ నెల7,8,9 తేదీల్లో హన్మకొండలో జరిగిన 67వ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని, డిస్కస్‌త్రో, షాట్‌పుట్‌లో బంగారు పథకాలు సాధించారు. ఈ నెల14,15,16,19 తేదీల్లో లక్నో ఉత్తరప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు మండల పరిధిలో అమ్మపాలెం మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థి షేక్ ముబీన్ ఎంపికకావడం జరిగిందని, పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.సైదులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మండలానికి, జిల్లాకు మంచి పేరు తేవాలని అభినందించామని, అట్టి జాతీయస్థాయి పోటీలు ఎంపికైన, విద్యార్థికి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వి.హరీష్‌ను అభినందించారు. అభినందించిన తెలిపిన వారిలో పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.సైదులు, ఆర్ఎల్‌సిఎం జె.అరుణకుమారి, విజిలెన్స్ ఆఫీసర్స్ సీతారాములు, జమీల్‌పాషా, పిఈటి విహరీష్ తదితరులు ఉన్నారు.

## కామేపల్లిలో చలి పులి

కామేపల్లి, డిసెంబర్ 12 (ప్రభాతవార్త :
కామేపల్లి మండలంలో చలి తీవ్రత రోజు రోజుకు పెరుగుతోంది.గతంలో ఎన్నడూ లేనంతగా ఈ సారి రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి.గతేడాది ఇదే సమయంలో 17 డిగ్రీల వరకు అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవగా.. ఈ సారి తుఫాన్ ప్రభావంతో మొదలైన చలిగాలుల ప్రభావం మండలం పై బాగా పడుతోంది.సాయంత్రం ఐదుగంటల నుంచే చల్లని గాలులు వీస్తుండటంతో ప్రజలు వణుకుతున్నారు.




# ఐటిడిఏ ముందు జరిగే జీఎస్పీ దీక్షలకు ఏఎస్పీ మద్దతు

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*
భద్రాచలం ఐటిడిఏ ముందు గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే దీక్షలకు ఏఎస్పీ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు సొందె మల్లుదొర శిబిరాన్ని సందర్శించి తమ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లు దొర మాట్లాడుతూ .. 5వ షెడ్యూల్ ప్రాంతాన్ని ప్రభుత్వం పాలకులు పూర్తిగా వెనక్కి నెట్టివేయబడిందని, ఎక్కడ ఆదివాసీల చట్టాలు, అభివృద్ధి ఏజెన్సీలో ఆదివాసీలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎక్కడ కనిపించలేదని, ఇలాంటి ప్రభుత్వాలకు ఆదివాసీలు ఓట్లేసి ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. దుమ్ముగూడెం మండలంలోని గత 30 సంవత్సరాల నుండి కమ్యూనిస్టులు పరిపాలించి భద్రాచలం ఏజెన్సీ



కమ్యూనిస్టుల ఉద్యమాల గడ్డని చెప్పునే నాయకులు తునికి చెరువు నుండి రామచంద్రునిపేట, చెరుపల్లి, మారాయిగూడెం, భీమవరం, లచ్చిగూడెం, ఆర్లగూడెం, లక్ష్మీనగరం మీదుగా రోడ్డులో బస్సు సౌకర్యం కల్పించకుండా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరుణంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినప్పటికి ఈ ప్రాంత ఆదివాసీలకు ఏమీ ప్రయోజనం లేదని ఆందోళన చెందారు. ఈ కార్యక్రమంలో జీఎస్పీ రాష్ట్ర కన్వీనర్ ఇర్ప ప్రకాష్, ఏఎస్పీ మండల ప్రెసిడెంట్, ఏఎస్పీ భద్రాచలం కమిటీ సభ్యులు రేసు ఆదినారాయణమూర్తి, రేసు రాంబాబు, వర్స సర్వేశ్వరరావు, ఎస్.రమేష్, కాక సురేష్, తుర్సం విజయ, బట్టు జ్యోతి, సోడి వెంకటేశ్వరరావు, పీ.ప్రసాద్, సోందె గోపి, మడివి రమేష్, ఈశాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మవారిని దర్శించుకున్న పినపాక ఎమ్మెల్యే

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*




దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దంపతులు మంగళవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం వద్ద ఆలయ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి, ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికి దేవాలయంలోకి తీసుకుని వెళ్ళారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దేవాలయాన్ని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యే దంపతులను దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు లంకా శివకుమార్, సంపత్, రాము, సందీప్, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**-సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద డిమాండ్**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఇటీవల తుఫాన్ కారణంగా దుమ్ముగూడెం మండలంలో కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం.ఎల్) పార్టీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం సాయన్న మాట్లాడుతూ .. వర్షం వల్ల రైతులు పంటలు నష్టపోయారని, మండలంలోని పత్తి, వరి, మిర్చి పంటలు వర్షాలకు దెబ్బతిన్నాయని, ప్రభుత్వం వెంటనే సర్వే నిర్వహించి రైతులకు నష్టపరిహారాన్ని అందించాలని, మిర్చి రైతులకు ఎకరానికి రూ.1లక్ష, వరి పంటకు రూ.50వేలు, పత్తి పంటకు రూ.50వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ పార్టీ నాయకులు సున్నం వీరభద్రం, కొర్సా రామచిట్టి, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం

*భూపాలపల్లి, డిసెంబర్12, ప్రభాతవార్త*
ప్రపంచ వికలాంగుల దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం సింగరేణి ఆధ్వర్యంలో పట్టణంలోని కృష్ణాకాలనీ మైదానంలో ప్రత్యేక కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంకు డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం అధ్యక్షత వహించగా జీఎం బళ్లారి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పట్టణంలోని పలు పాఠశాలలో చదువుతున్న దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. డిప్యూటీఎం రాజు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉచిత ఆహారం పంపిణీ

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం భద్రాచలం ఏరియా ఆసుపత్రిలోని రోగులకు ఉచిత ఆహారం అనే కార్యక్రమంలో భాగంగా భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా.తెల్లం వెంకట్రావు పాల్గొని మాట్లాడుతూ .. ప్రతి నెల ఆహారాన్ని ఉచితంగా అందించడం అభినందనీయమని, అలాగే అవసరం ఉన్న ప్రతి చోట ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆర్ఎంవో రాజశేఖర్ మాట్లాడుతూ .. ఫౌండేషన్ సభ్యులు కరోనా నుండి కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు మస్తాన్, ఉస్మాన్, ఖలీల్, ఇమామ్, అమీర్, ఖాయం పాషా, బాబాజీ, ఇమామ్, సాధిక్‌పాషా, సుధాకర్, నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## రావులపల్లిని సన్మానించిన ఎమ్మెల్యే డా.తెల్లం

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు దంపతులు మంగళవారం రావులపల్లి రవికుమార్ దంపతులను సన్మానించారు. రాంప్రసాద్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు దంపతులు అల్పాహారానికి హాజరయ్యారు. అనంతరం రాంప్రసాద్ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకోజు సునీల్‌కుమార్, కోలా రాజు రామకృష్ణ, బాబీ, రామకృష్ణ, మారెడ్డి గణేష్, తదితరులు ఉన్నారు.

## జూదరులు అరెస్టు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*
భద్రాచలం పట్టణం వెంకటేశ్వర కాలనీలోని ఒక ఇంటిలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే సమాచారంతో పోలీసులు ఆకస్మిక తనిఖీ చేయగా పేకాట ఆడుతున్న 10 మంది వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి పేక ముక్కలను, నగదు రూ.9,520, 6 మోటార్ సైకిళ్ళను, ఒక ఆటో, 9 సెల్‌ఫోన్‌లను స్వాధీన పరుచుకున్నారు. వారిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసిన సోంపల్లి కాంగ్రెస్ నాయకులు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త:*



పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన పాయం వెంకటేశ్వర్లును సోంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం మణుగూరులో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సోంపల్లి గ్రామస్తులు మాట్లాడుతూ.. గత నెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పాయం వెంకటేశ్వర్లను గెలిపించేందుకు గ్రామంలో ఎటువంటి విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేసి బూత్ నెంబర్ 240లో మెజారిటీని తీసుకువచ్చేందుకు పని చేశామని తెలిపారు. అంతేకాకుండా గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో సోంపల్లి నుండి మోరంపల్లి బంజర గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణం చేయించారని వారు గుర్తు చేశారు. రానున్న రోజులలో సోంపల్లి గ్రామాన్ని అభివృద్ధి పరిచేందుకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో బోరెం సంపత్ కుమార్, పండగ వెంకటేశ్వర్లు, పొందు సాయిబు, నస్కూరి క్రాంతి కుమార్, పెంకె నాగేంద్రబాబు, బాగి సాయి, నస్కూరి వరుణ్, బోరం ప్రమోద్, బోర శ్రీను, మున్నేటి సత్యనారాయణ, బింగి ఈశ్వర్, నస్కూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్మించటమే చంద్రరావుకు మనమిచ్చే ఘన నివాళి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి కనకయ్య**

*భద్రాచలం ప్రభాతవార్త:*



గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించడమే కామ్రేడ్ బండారు చందర్‌రావుకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. భద్రాలచం డివిజన్ ఉద్యమ నిర్మాతల్లో ఒకరు బండారు చందర్‌రావు 38వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ముందుగా బండారు చంద్రరావు స్తూపం వద్ద జెండాను పార్టీ జిల్లా కార్యదర్శి కనకయ్య ఆవిష్కరించారు. చందర్‌రావు చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు యలమంచి రవికుమార్, జిఎస్ శంకర్‌రావు, బిబిజి తిలక్, ఎంవిఎస్ నారాయణలు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, కే.బ్రహ్మాచారి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి.సీతాలక్ష్మి, కుంజా శ్రీనివాస్, చుక్కా మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# జీడీఎస్ ఉద్యోగుల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

**-సమ్మె బాటపట్టిన పోస్టల్ సిబ్బంది -వేతన కమిటీలో అమలు కాని అంశాలను అమలు చేయాలి -ఏఐజీడీయస్‌యు సెక్రటరీ కుడుదుల కిష్టయ్య**




కాటారం, డిసెంబర్ 12, ప్రభాతవార్త
తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు జీడీఎస్ ఉద్యోగులు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా సమస్యలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో సమ్మె చేస్తున్నట్లు జీడీఎస్ ఉద్యోగులు తెలిపారు. తమ సమస్యలు అయినా సివిల్ సర్వేంట్ హోదా ఇవ్వాలని, 8గంటల పని ఇవ్వాలని, తదితర డిమాండ్లు చేశారు. అలాగే 12/24/36 అదనపు సర్వీస్ ఇంక్రిమెంట్లు, ఉద్యోగులకు 5లక్షల ఇన్సూరెన్స్, 5లక్షల గ్రాట్యుటీ ఇవ్వాలని, కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం కల్పించాలని వారు కోరారు. కమీషన్ పద్ధతిని రద్దు చేస్తూ అన్ని రకాల సేవింగ్స్ స్కీంలని పని భారంలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని రకాల వేధింపులు ఆపాలని వారు కోరారు. వేతన కమిటీలో జీడీఎస్‌లకు అమలు కాని అంశాలను అమలు చేయాలని వారు కోరారు. ఈనిరవధిక సమ్మెలో ఏఐజీడీయస్‌యు సెక్రటరీ కుడుదుల కిష్టయ్య, పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్లు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె

కొత్తగూడ డిసెంబర్ 12 ప్రభాతవార్త
తపాల ఉద్యోగుల నిరవవధిక సమ్మెను దేశవ్యాప్తంగా చేయాలని పిజేఏసి పిలుపుమేరకు మంగళవారం దేశ వ్యాప్తంగా ఉన్న గ్రామీణ తపాల ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని తాపాల ఉద్యోగ సంఘం కొత్తగూడ సబ్ పోస్ట్ ఆఫీస్ అధ్యక్షులు దుర్గం శిరీష్‌కుమార్, ఉపాధ్యక్షుడు కాట లక్ష్మినారాయణ, సెక్రటరీ లాదెల్ల రవికుమార్ ఆధ్వర్యంలో ప్ల కార్డులు పట్టుకొని సమ్మె చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యల పరిష్కారం న్యాయబద్ధమైన డిమాండ్ల సాధనకు ఆసనుకూలత లభించేవరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని అన్నారు. కొత్తగూడ తపాలా కార్యాలయంలో ఎస్‌పిఎం కు ఉద్యోగులంతా సమ్మె చేస్తున్నామని వినతి పత్రాన్ని అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మనారాయణ, రవి కుమార్, నర్సింహా రావు, శిరీష్ కుమార్, కన్నయ్య, రాములు, స్రవంతి, చంద్రయ్య, రామక్క, చంద్రశేఖర్, సునీల్, భవాని, స్వాతి, రహీమా, సాయి, చరణ్, సుదర్శన్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఆటో కార్మికులను ఆదుకోవాలి



కొత్తగూడ డిసెంబర్ 12 ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం ఉచితమని పెట్టడంతో ఆటో డ్రైవర్ల జీవితాలు దయనీయంగా మారాయని, వెంటనే ఆటో డ్రైవర్ కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ మండల కేంద్రంలో కొత్తగూడ, గంగారం మండలాల ఆటో డ్రైవర్లు మంగళవారం అంబెద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు ఎండి అఫ్సర్ మాట్లాడుతూ తాము చదువుకోని ప్రభుత్వ ఉద్యోగాలు రాకనే కుటుంబ పోషణ కొరకు జీవనోపాధి కోసం ఆటోలను ఫైనాన్స్‌లో తీసుకొని జీవితాన్ని వెల్లబుచ్చుకుంటున్నామని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత ప్రయాణం మంచిదే అయినప్పటికీ తమ జీవితాలను కూడా ఆలోచించి నెలసరి వేతనం చెల్లించాలి లేదా ఉపాధిని చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండీ అఫ్సర్, అజ్మీర రాజన్న,యం కిట్టు, కె సాంబయ్య,నవీన్, ఎ కుమారస్వామి, తల్లపల్లి రవి, గర్నెపల్లి కిరణ్, నరేష్ , భార్గవ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## మురళీనాయక్‌తోనే మానుకోట అభివృద్ధి



కేసముద్రం, డిసెంబర్ 12, ప్రభాతవార్త
ఈ ఎన్నికల్లో మానుకోట ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన మురళీనాయక్ నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధిపథంలో దూసుకుపోనుందని కాంగ్రెస్‌పార్టీ కేసముద్రం మండల నాయకులు స్పష్టం చేసారు. మండలం నుండి మంగళవారం మానుకోటకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు అక్కడ మురళీనాయక్ క్యాంప్ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు కేసముద్రంలో మాట్లాడుతూ ప్రజా నాయకులు పాలనలో ఉంటే మంచి పనులు జరుగుతాయని, తద్వారా ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సమన్యాయం జరగగలదని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, నాయకులు సురేందర్, బండారు వెంకన్న, బండారు దయాకర్, దామరకొండ ప్రవీణ్‌కుమార్, గోపా డివిజన్ అధ్యక్షుడు సమ్మయ్యగౌడ్, జాక్ కన్వీనర్ సమ్మెట వెంకన్నలతో పాటు పలువురు పాల్గొన్నారు.




## తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



బోనకల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త
తుఫాన్‌తో మండలంలో మిర్చి, పత్తి, వరి, రైతులు నష్టపోయారని తక్షణమే అధికారులు క్షేత్రస్థాయిలో పంటల నష్ట తీవ్రతను అంచనా వేసి నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు జిల్లా వ్యవసాయ అధికారులను డిమాండ్ చేశారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని రైతులను సిపిఐ, రైతు సంఘం నాయకులు పరామర్శించి పంటలను మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే తుఫాన్ బాధిత ప్రాంతాల్లో నష్టపోయిన రైతులకు ధైర్యం కల్పించే దిశగా నష్టపరిహార చర్యలు చేపట్టి, రైతులను ఆదుకోవాలని కోరారు. బ్రాహ్మణపల్లి గ్రామాన్ని ఇంత వరకు వ్యవసాయ అధికారులు సందర్శించకపోవడం బాధాకరమన్నారు. మధిర ఏడి కొంగర వెంకటేశ్వరరావుతో రైతుల సమక్షంలో ఫోనులో మాట్లాడారు. తక్షణమే అధికారులు పంటలను పరిశీలించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నరసింహారావు, రైతు నాయకులు ఊట్ల కొండలరావు, చెరుకూరి వెంకటేశ్వరావు, ఏలూరి రమేష్, మదుపల్లి వెంకటేశ్వర్లు, చావా నర్సయ్య, చావా వీరభద్రం, వంగాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేనికి బత్తినేని దంపతుల సన్మానం



బోనకల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త
మండలంలోని నారాయణపురం పిఎసిఎస్ చైరనమన్ బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బత్తినేని నాగప్రసాద్‌రావు, బత్తినేని నీరజ దంపతులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును ఖమ్మంలోని ఎంబిగార్డెన్‌లో మంగళవారం సన్మానించారు. తెలంగాణ శాసన సభలో కమ్యూనిస్టుల గొంతుకగా కూనంనేని సాంబశివరావు గళం విప్పుతారని బత్తినేని దంపతులు కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో వారితో పాటు బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్, ఎన్ఆర్ఐ పేరంట్స్ అసోసియేషన్ చైర్మన్ మేదరమెట్ల స్వరూపరాణి, ఎం.రవి, ఎం.వెంటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పిన మారుతీ కార్

**-సంఘటన స్థలాన్ని పరిశీలించిన సిఐ**

చిట్యాల, డిసెంబర్ 12, ప్రభాతవార్త
మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో మారుతీ కార్ అదుపుతప్పి కందకంలోకి వెళ్లింది. విషయం తెలుసు కున్న సిఐ వేణు చందర్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. టిఎస్22 ఏ0390అనే టాటా కంపెనీకి చెందిన మారుతీ కార్‌లో కాశీగడ్డ తండాకు చెందిన ఒకకుటుంబ సభ్యులు దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా కారు ప్రమాదవశాత్తు అదుపుతప్పి కందకంలోకి దూసుకు వెళ్లినట్లు తెలిపారు.




## కమ్యూనిటీ పోలింగ్‌పై అవగాహన

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతుబజార్‌లో మంగళవారం వ్యాపారులకు త్రీటౌన్ ఏఎస్సై మస్తాన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలింగ్‌పై అవగాహన కల్పించారు. డ్రింక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన, వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వ్యాపారస్తులు పోలీసులకు సహకరించాలని, ఎవరైనా అపచిరితులు ఉంటే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. పీసీలు రామస్వామి, బిక్షమయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో ఆశాడే

*జూలూరుపాడు, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*



జూలూరుపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఆశాలకు ప్రసవాల గురించి, గర్భిణీల చెకప్స్ గురించి, క్షయ వ్యాధి గురించి, విషజ్వరాలు, షుగర్, బీపీతో పాటు హెచ్ఐవీ, హెపటైటిస్ వ్యాధుల నివారణ గురించి వివరించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుకృత, డాక్టర్ రాకేష్, డాక్టర్ తేజస్వి, డీపీహెచ్ఎన్ అన్నామేరీ, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, హెచ్ఎస్ రత్నకుమార్, హెల్త్ విజిటర్ రాధిక, సుభద్రమ్మ, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: ప్రజాపంథా

*జూలూరుపాడు, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*

తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మంగళవారం జూలూరుపాడు మండల తహసీల్దార్‌కు సీపీఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జాటోత్ కృష్ణ మాట్లాడుతూ... మిచౌంగ్ తుఫాన్ వల్ల అకాల వర్షాలతో రైతులు తమ పంటలను తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, ఆకుకూరలు, కూరగాయల తోటలు, వర్షాల వల్ల నేలమట్టం అయి రైతాంగం ఆర్థికంగా నష్ట పోయారని, ఈ వర్షం వల్ల నష్టపోయిన పంటలను సమగ్రంగా సర్వే జరిపించి వరికి ఎకరానికి రూ.25 వేలు, పత్తికి ఎకరానికి రూ.50 వేలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ, పారుపల్లి బాబురావు, కృష్ణయ్య, లింగాల వీరభద్రం, రాయల సిద్దు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ కార్మిక సంఘాలకు ఓట్లు అడిగే హక్కు లేదు

### - టీబీజీకేఎస్ జనరల్ సెక్రటరీ రాజిరెడ్డి

*కొత్తగూడెం, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*



జాతీయ సంఘాలకు కార్మికుల ఓట్లు అడిగే హక్కు లేదని టీబీజీకేఎస్ జనరల్ సెక్రటరీ మిర్యాల రాజిరెడ్డి అన్నారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ద్వార సమావేశం జేవీఆర్ ఓసీలో కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు రజాక్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ... గతంలో జాతీయ సంఘాలు పోగొట్టిన ఎన్నో హక్కులు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం సాధించిందని, ఇందులో ప్రధానంగా డిపెండెంట్ ఎంప్లాయిమెంట్, మహిళలకు ఉద్యోగాలు, అంబేద్కర్ జయంతికి వేతనంతో కూడిన సెలవు, సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్‌లకు వేతనంతో కూడిన సెలవు, రిటైర్మెంట్ వయస్సు పెంపు, కార్మికుల గృహ సముదాయాలకు ఏసీ సౌకర్యం మొదలైన హక్కులు సాధించి పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు కృష్ణ, రమేష్‌బాబు, మాధవరెడినడ, ఉపేంద్రచారీ, మురళి, క్రాంతి, విజేందర్, ఐవీ రెడ్డి, కోన వెంకటేశ్వర్లు, మురళి, కోటి, బానోత్ శ్రీనివాసేలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల అభ్యున్నతికి సహకరించాలి

### - ఎమ్మెల్యేను కలిసిన టీవీపీఎస్ నాయకులు

*కొత్తగూడెం, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం అభివృద్ధికి, దివ్యాంగులు అభ్యున్నతికి సహకరించాలని టీవీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్ కోరారు. రెండోసారి కొత్తగూడెం ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన కూనంనేని సాంబశివరావుకు టీవీపీఎస్ నాయకులు శుభకాంక్షలు తెలిపారు. ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి సన్మానించారు. ఈ కార(్యక్రమంలో మాలోత్ జగ్గుదాస్, నాగేశ్వరరావు, సున్నం కరుణాకర్, గట్ల రమేష్, కళాబాబు రెడ్డి, చాంద్‌పాషా, సాయిబాబా, రాంబాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బాక్సింగ్‌లో మానస ప్రతిభ

*కొత్తగూడెం స్పోర్ట్స్, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*



సెవెంత్ ఎలైట్ బాక్సింగ్ స్టేట్ టోర్నమెంట్ ఫేక్‌పేట్ మున్సిపల్ గ్రౌండ్ బాక్సింగ్ పోటీల్లో మట్టపర్తి మానస ప్రతిభ కనపర్చింది. 52, 54 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించింది. ఈ నెల ఢిల్లీలోని నోయిడా 21 నుంచి 27వ తేదీ వరకు జరిగే నేషనల్ టోర్నమెంట్‌లో పాల్గొనడం జరుగుతుందని స్టేట్ బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ రవీందర్, వైస్ ప్రెసిడెంట్ ఎల్లయ్య, బాక్సింగ్ సెక్రటరీ రమేష్‌లు అభినందించారు.

## జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా నాగా సీతారాములు

*కొత్తగూడెం స్పోర్ట్స్, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*



జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా నాగా సీతారాములు ఎన్నికయ్యారు. కొత్తగూడెంలోని స్థానిక క్రీడా మైదానంలో తెలంగాణ రాష్ట్ర అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి పి.కాశీహుస్సేన్ పర్యవేక్షణలో ఈ ఎన్నిక జరిగింది. నాగా సీతారాములు ఈ పదవిలో రెండు సంవత్సరాలు కొనసాగుతారని అన్నారు. జిల్లాలో రెజ్లింగ్ క్రీడా అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు తనవంతు సహకారాలు అందిస్తూ జిల్లాకు మంచిపేరు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు, మొగిలి, సదానందం, నిహారిక, కోచ్‌లు పాల్గొన్నారు.

## కాగడ గుర్తుపై ఓటు వేసి బీఎంఎస్‌ని గెలిపించండి

*కొత్తగూడెం, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*



కాగడ గుర్తుపై ఓటు వేసి బీఎంఎస్‌ని గెలిపించాలని కేంద్రీ విద్యాలయాలు ఏర్పాటు చేపిస్తామని సింగరేని కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ నేత మాధవనాయక్ అన్నారు. స్థానిక ఆర్‌సీహెచ్‌పీలో కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు మొగిలిపాక రవి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సింగరేణిలోని స్కూల్స్‌లో నాణ్యమైన విద్య అందించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని, కాలానుగుణంగా స్కూళ్లను ఆధునీకరణ జరగలేదని, దాని మూలానా కార్మికుల పిల్లలు లక్షల రూపాయలు డొనేషన్లు కట్టి ప్రైవేట్ స్కూళ్లలో చదువుకుంటున్నారని, మన పక్కనే ఉన్న నవభారత్ ప్రైవేట్ సంస్థ ఒక కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించగలిగినప్పుడు ఇంత పెద్ద సంఖ్యలో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, సంగం చందర్, సుందర్, ఉదయ్‌కుమార్, భీమా అల్లి ప్రకాష్, సిలుగోరి శ్రీను, మొగిలిపాక నరసింహారావు, ఆబీద్, కుమారస్వామిలు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీని గెలిపించండి

*కొత్తగూడెం, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*


సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలని నాయకులు అన్నారు. 5బీ షాఫ్టులో పిట్ సెక్రటరీ రిషి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. సింగరేణిలో కార్మికుల హక్కుల సాధన ఐఎన్‌టీయూసీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆల్బర్ట్, జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శంకర్ నాయక్, కాలం నాగభూషణం, బిక్షపతి, హైమంత్, అశోక్, శ్రీనివాస్, రాజేశ్వరరావు, సైమన్ రెడినడ, శంకర్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్యే 'జారె'కు సన్మానాల వెల్లువ

## - బల ప్రదర్శన కోసం పేటకు
## భారీగా తరలిస్తున్న నాయకులు



**చండ్రుగొండ, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:** రాష్ట్రంలో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అశ్వారావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినారాయణ అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్న మండలాల నాయకులు నూతనంగా ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి తన స్వగృహానికి వచ్చిన ఎమ్మెల్యే ఆదినారాయణను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అందుకు మండలంలోని కాంగ్రెస్ నాయకులు, పేటకు క్యూ కడుతున్నారు. చండ్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామ ఉప సర్పంచ్, కాంగ్రెస్ యువ నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం 15 వాహనాల ద్వారా 130 మందికి పైగా భారీ ఎత్తున జన సమీకరణతో తమ బలగాన్ని చూపుకునేందుకు తరలి వెళ్లారు. జారెకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం తమ గ్రామంలోని తమ గెలుపు కోసం అందరం కష్టపడి అత్యధిక మెజార్టీతో గ్రామంలోని తమ గెలుపు కోసం అందరం కష్టపడి అత్యధిక మెజార్టీతో గ్రామానికి తీసుకొచ్చామని జారెకు తెలిపారు. తమ గ్రామంలో టీఆర్ఎస్‌కు అత్యధిక ఓట్లు వస్తుందంటూ లక్షల్లో పందెం కాసిన వాళ్లనోరు మూయించేందుకు 500 ఓట్లకు పైగా మెజార్టీ తీసుకొచ్చామన్నారు. అదే విధంగా తమ గ్రామంలో అభివృద్ధి చేపట్టమని ఎమ్మెల్యే జారెను ఉప సర్పంచ్ రామారావు కోరారు. అదే విధంగా ఇదే మండలం నుంచి తుంగారం పంచాయతీ సర్పంచ్ కుమారి భర్త బీలు, ఎంపీపీ బానోత్ పార్వతి, భరనత రాముడుతో పాటు మరికొందరు మంగళవారం రాత్రి ఎమ్మెల్యే జారె ఇంటికి వెళ్లి జారెకు బొకే ఇచ్చి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## నష్టపోయిన రైతాంగానికి పరిహారం చెల్లించాలి : అన్నవరపు

**ములకలపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :**



అకాలవర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ములకలపల్లిలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల మిచాంగ్ తుపాను కారణంగా వరి, పత్తి, మిరప, వేరుశెనగ పంటలు తడిచి ముద్దయ్యాయని, దీంతో రైతులు భారీగా నష్టపోయారని, రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు తక్షణమే పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని, ప్రభుత్వం పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రేషన్‌కార్డుల కోసం మీసేవలో దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, పొడియం వెంకటేశ్వర్లు, గౌరీ నాగేశ్వరరావు, ఊకంటి రవికుమార్, ఆదినారాయణ, మాలోతు రాజ, నిమ్మల మధు, కుంజా రామ్మూర్తి, కీసరి వెంకట్రావు, పద్దం తిరుపతమ్మ, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎంఎస్ వైస్ చైర్మన్‌కు సన్మానం

**పాల్వంచ, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు పట్ల పలువురు డీసీఎంఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్‌నాయకులు కొత్వాల శ్రీనివాసరావును అభినందించారు. మంగళవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. పాత పాల్వంచలోని యువకులు కొత్వాలను కలిసి గజమాలతో సత్కరించారు. పాల్వంచ పద్మశాలీ సంక్షేమ సంఘం సభ్యులు కొత్వాలను శాలువ, బొకేతో సన్మానించారు. పాల్వంచ మున్సిపాలిటీ స్వచ్ఛ ఆటో యూనియన్ నాయకులు కొత్వాలను సత్కరించి వినతులు ఇచ్చారు.



## ముంచేసిన మిచాంగ్ తుపాన్

**ఆళ్లపల్లి డిసెంబర్12 ప్రభాతవార్త:** మిచాంగ్ తుపాన్ వలన మండలకేంద్రంలో పంటలు నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాలని అఖిల భారత రైతుకూలి సంఘం జిల్లా అధ్యక్షులు బట్టు సురేష్ జిల్లా నాయకులు కొమరం సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోస్థానిక తాశీల్దార్ కార్యలయంలో వినతి పత్రం అందజేసి అనంతరం వారు మాట్లాడుతూ వరి, మొక్కజొన్న,పత్తి,మిర్చి,వేసిన రైతులందరు మిచాంగ్ తుపాన్ రావడంతో అన్నదాతల ఆశలు ఆవిరయ్యాయి రైతులు లక్షలలో అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తే చివరకు కాలం అన్నదాతలపై కన్నెర్ర చేయడంతో పంటలన్ని నేలమట్టం అవడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..తక్షణమే ప్రభుత్వం స్పందించి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బత్తిని సత్యం,రంగన్న,ఎర్రన్న,లాజర్ తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు అవగాహన సదస్సు

**ములకలపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన ములకలపల్లిలోని రైతువేదికలో మూకమామిడి ఎఫ్‌పీవో, కరుటూరి కృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ మేనేజర్లు ఎం.ఆకాష్, తేజ రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తెలంగాణ అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నుంచి రవితేజ, లీడ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా శేఖర్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అధికారులు పాల్గొనగా రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఎఫ్‌పీవో కోఆర్డినేటర్లు రవిశంకర్, కాళేశ్వరరావు, ఎస్‌బీఐ మేనేజర్ రాజేంద్రనాయక్, ఎఫ్‌పీవో మూకమామిడి డైరెక్టర్లు కీసరి లక్ష్మీ, పుల్లూరు వేణుగోపాల్, రైతులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం గొడ్డలివేటుకి గురైన టేకు చెట్లు

## - పాయిల పాలవుతున్న దుంగలు



**చండ్రుగొండ, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:** చండ్రుగొండ మండల కేంద్రంలోని హైస్కూల్‌లో ఎప్పుడు ఏదో ఒక విషయంపై వార్తల్లో ఎక్కడం సర్వసాధరణమైంది. మంగళవారం అదే పాఠశాలలో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణం పనులు అద్దుకున్న ఘటన చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... చండ్రుగొండ ప్రధాన సెంటర్‌లోని జెడ్పీ హైస్కూల్‌లో సుమారు 459 మంది విద్యార్థులు ఉండగా 18 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. సరిగా మరుగుదొడ్లు లేకపోవడంతో మన ఊరు మనబడిలో రూ.20 లక్షల వ్యయంతో పాఠశాలలో మరుగుదొడ్లను నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. పనులు సదరు గుత్తేదారుడు మొదలుపెట్టేందుకు అధికారులు మరుగుదొడ్ల కోసం స్థలం పరిశీలిస్తున్న క్రమంలో సంబంధిత ఏఈ, డీఈలు అవగాహన లోపంతో పాఠశాలకు వెళ్లే మార్గం, పాఠశాల ఎదురుగా ఉన్న స్థలంలో వేల రూపాయలు విలువ చేసే పలు టేకు చెట్లను సైతం నరికించి కొన్ని దుంగలు పక్కన పెట్టగా అందులోనే మరికొన్నింటిని సందిట్లో సడేమియా అన్నట్లుగా అదే పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వండే సిబ్బంది పోయిలో పెట్టేందుకు వారి పొయ్యిల వదనడ స్టాక్ చేసుకున్నారు. ఈ కథ ఇలా ఉండగా గుత్తేదారుడు మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు గోతులు తీసి పనులు ప్రారంభించడంతో అదే స్కూల్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులతో పాటు జెడ్పీటీసీ వెంకటరెడ్డి పనులను అద్దుకున్నారు. పాఠశాలకు ఎదురుగా ఎవరైనరా మరుగుదొడ్లను నిర్మిస్తారా విద్యార్థులు ఆట స్థలంలో, పాఠశాలకు వెళ్లే మార్గం మధ్యలో ఇక్కడ మరుగుదొడ్లను నిర్మించేందుకు ముగ్గు పోసిన అధికారులు తమ అవగాహన లోపం వల్ల వేల రూపాయలు విలువ చేసే బంగారంలాంటి టేకు చెట్లను నరకడం దురదృష్టకరమని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇందుకు సంబంధించిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేయడంతో పాటు సదరు గుత్తేదారుడు పనులను నిలిపివేశాడు. దీన్నే అంటారు కొండ నాలుకకు మందువేస్తే ఉన్న నాలిక ఊడినట్లుగా మరుగుదొడ్లు కోసం కొన్ని సంవత్సరాల సాధడంతో పలు టేకు చెట్లు గొడ్డలి వేటుకు బలయ్యాయి.

## నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలి

**పాల్వంచ, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:**



పాల్వంచ మండలంలోని వరి, పత్తి, మిర్చి రైతులు ఇటీవల కురిసిన వర్షాలకు తీవ్రంగా నష్టపోయా రని, ప్రభుత్వం వెంటనే వారిని ఆదుకోవాలని, నష్టపరిహారం చెల్లించాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పాల్వంచ ఏవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఏవోకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల రాజు, రైతులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో ముక్కోటి ఏర్పాట్లు పూర్తి చేయాలి

-భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించవద్దు

-గోదావరి వద్ద మూడు రోజుల పాటు గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలి

-ముక్కోటి ఏర్పాట్లపై పర్ణశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అల





**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా పర్ణశాలలోని భక్తుల కొరకు ఏర్పాట్లను పూర్తి చేయాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ పర్ణశాలను సందర్శించి రానున్న ముక్కోటి పర్వదినం సందర్భంగా పర్ణశాలలో భక్తుల సౌకర్యార్థం చేసే ఏర్పాట్లపై అధికారులకు తగు సూచనలు చేశారు. తొలుత పర్ణశాలలో గోదావరి పుష్కరఘాట్‌ల వద్ద ఆమె పరిశీలించారు. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గజ ఈతగాళ్లను సిద్ధం చేసిభక్తులు గోదావరి నదిలో లోతు ప్రదేశంలో దిగకుండా భారీ కేడ్లను ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులు నిర్మించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అలాగే తెప్పోత్సవం సందర్భంగా తగిన జాగ్రత్తలు పాటించాలని, తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనం మరుసటి రోజు మూడు రోజుల పాటు గజ ఈతగాళ్ళను గోదావరి నది వద్ద సిద్ధంగా ఉంచాలని ఆమె ఆదేశించారు. పుణ్యస్నానాలు ఆచరించే పుష్కరఘాట్‌ల వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ దీపాలు వెలిగేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని, విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు బుధవారం నుండి ప్రారంభమవుతున్న సందర్భంగా పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు, భక్తులకు త్రాగునీరు, మరుగుదొడ్లు, ఏర్పాటు చేయాలని, డీపీవో లక్ష్మీరమాకాంత్‌ను ఆదేశించారు. ఈ ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో రానున్నారని ముఖ్యంగా మహిళా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వివిధ శాఖల అధికారులందరూ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా త్వరిత గతిన స్వామి వారి దర్శనం జరిగేలా చర్యలు చేపట్టాలని ఆమె అధికారులను ఆదేశించారు. అనంతరం పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు అధికారులు ఆలయ మర్యాదలతో జిల్లా కలెక్టర్‌ను దేవాలయంలోనికి తీసుకువెళ్ళారు. శ్రీసీతారామచంద్రస్వామి వారికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 23వ తేదీ తెల్లవారుజామున స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లను పరిశీలించారు. ఉత్తర ద్వారదర్శనం ప్రాంతంలో శుభ్రపరిచి పర్ణశాలకు వచ్చే భక్తులకు స్వామి వారి ఉత్తరద్వార దర్శనం కలిగేలా తగిన చర్యలు చేపట్టాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. పక్కనే ఉన్న సీతమ్మవారి కుటీరాన్ని సందర్శించారు. పర్ణశాల ప్రాశస్త్యాన్ని ఆలయ సిబ్బంది జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులతో మాట్లాడుతూ .. మరలా పర్ణశాలను సందర్శిస్తానని అప్పటి లోగా పర్ణశాలలో ముక్కోటి ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో మంగీలాల్, నీటి పారుదల శాఖ ఈఈ రాంప్రసాద్, మిషన్‌భగీరథ డీఈ యేసుబాబు, దేవాదాయ శాఖ డీఈ మధుసూదన్, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసులక్ష్మి, దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్‌రావు, ఎంపీడీవో ముత్యాలరావు, సీఐ దోమల రమేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పినపాక ఎమ్మెల్యే పాయంకు ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 12 :** పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును మణుగూరులోని తన నివాసంలో మంగళవారం మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి(శ్రీభార్గవ్ ఆటో మొబైల్స్) ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పాయంను పూలమాల వేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణేష్‌రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, గాయం అవినాష్‌రెడ్డి, ఆలేటి అశోక్‌రెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, రాఘవరెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి(రైస్ మిల్లు) రామిరెడ్డి, కొండారెడ్డి, అశోక్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణమా... కారుల పార్కింగ్ స్థలమా...

**చండ్రుగొండ, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:**



చండ్రుగొండ జెడ్పీ హైస్కూల్‌లో నియోజకవర్గ స్థాయి ఉపాధ్యాయులకు హిందీపై శిక్షణా తరగతులు నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి పలువురు ఉపాధ్యాయులు శిక్షణ కేంద్రం వద్దకు తమ వాహనాలలో చేరుకున్నారు. విద్యార్థులు మాత్రం ఉపాధ్యాయులు చూపిన విధంగా సైకిల్ స్టాండ్ వద్ద సైకిల్ పార్కు చేయడంతో ఉపాధ్యాయులు మాత్రం అవేవీ మాకు ఉండవు అన్నట్లుగా నేరుగా వారు కార్లన్నీ విద్యార్థులు ఆడుకునేందుకు వీలు లేకుండా గ్రౌండ్ మధ్యలో కార్లు పార్కు చేయడంతో అదే విధంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే పార్కు చేయడం పక్కనే మరుగుదొడ్లు నిర్మించేందుకు తీసిన గోతులు నోరు తెరిచి ఉన్నాయి. విద్యార్థులు ఆడుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆఖరికి నడిచేందుకు కూడా వీలు లేకుండా కార్లు పార్కు చేశారంటూ పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠాలు నేర్పాల్సిన బండి పంతుళ్లే క్రమశిక్షణ పాటించకపోతే ఇక వారెలా విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పారో అంటూ పలువురు సెటైర్లు లేస్తున్నారు.

# ఈకేవైసీ కోసం మహిళల పడిగాపులు

- ఉదయాన్నే గ్యాస్ కేంద్రం వద్ద బారులు తీరిన లబ్ధిదారులు

- రూ.500కే గ్యాస్ వస్తుందని మండలంలో వైరల్ అవుతున్న వదంతులు



**చండ్రుగొండ, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:** చండ్రుగొండ మండలంలోని గత రెండు రోజుల నుంచి రూ.500కే గ్యాస్ పొందాలంటే గ్యాస్ కంపెనీ వద్ద ఈకేవైసీ అప్‌డేట్ చేయించుకున్న వారికే ఈ పథకం వర్తిస్తుందని వదంతులు మండలంలోని ఉపందుకున్నాయి. గ్యాస్ ఏజెన్సీ గోడౌం వద్ద, ఉదయాన్నే ఈకేవైసీ అప్‌డేట్ కోసం మహిళలు గత మూడు రోజుల నుంచి పనులు మానేసి పడిగాపులు కాస్తున్నారు. అటుగా వెళ్లిన ప్రభాతవార్త రిపోర్టర్ మహిళలను పలకరించగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గెలిచిన వెంటనే రూ.500కే గ్యాస్ బండ ఇస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వచ్చిన వెంటనే మూడు రోజుల్లో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఆరోగ్యశ్రీ రూ.5 లక్షల ఉందో రూ.10 లక్షలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆరెండు పథకాలు అమలులోకి వచ్చింది. అదే విధంగా గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతీ ఒక్కరూ గ్యాస్ ఏజెన్సీ వద్ద. ఈకేవైసీ చేయించుకున్నోళ్లకే రూ.500 గ్యాస్ ఇస్తారంటూ గ్రామంలో ప్రచారం జోరందుకుంది. అందుకే పనులు మానేసి మూడు రోజుల నుంచి ఇక్కడే పడిగాపులు కాస్తున్నామన్నారు. మండలంలోని పలు గ్రామాల నుంచి వందల సంఖ్యలో ఒకేసారి గ్యాస్ ఏజెన్సీ వద్దకు చేరుకోవడంతో అక్కడ నిర్వాహకులు సరైన వసతులు కల్పించకపోవడంతో చెట్ల కిందనే సేద తీర్చుకుంటూ అరుగులపై గంటల కొద్ది కూర్చొని వేచి చూడాల్సి వస్తుందని పలువురు మహిళలు వాపోయారు. ఇదిలా ఉండగా ఈ ఏజెన్సీ పరిధిలోని జూలూరుపాడు, చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో సుమారు పదివేలకు పైగా గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామాల్లో వస్తున్న వదంతులపై నిర్వాహకులను సంప్రదించగా అసలు విషయం బయటకు వచ్చింది. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్యాస్ ఏజెన్సీల పరిధిలో ఉన్న కనెక్షన్లలో అక్రమ కనెక్షన్లు తొలగించేందుకు గ్యాస్ లబ్ధిదారుని ఈ కేవైసీ అప్‌డేట్ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడంతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల మాదిరిగానే మా వద్ద గ్యాస్ కనెక్షన్లు ఉన్న లబ్ధిదారులను ఈకేవైసీ అప్‌డేట్ చేయిస్తున్నట్లు తెలిపారు. ఇందులో అక్రమ కనెక్షన్లు రద్దు చేసేందుకు ఈ కేవైసీ అప్‌డేట్ చేస్తున్నట్లు తెలిపారు. రూ.500కే కోసం ఈ కేవైసీ అప్‌డేట్ చేయడం లేదంటూ ఇంకా రూ.500కే గ్యాస్ ఇస్తున్నట్లు అమలులోకి రాలేదన్నారు. అలాంటి వదంతులు ఏమన్నా వస్తే ప్రజలు నమ్మొద్దు అంటూ నిర్వాహకులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తే అది అందరికీ తెలిసే విధంగా ప్రచారం చేపడతామని తెలిపారు.

**- వసతులపై నిర్వాహకులవిచారణ కోరగా...**

గ్యాస్ ఏజెన్సీ వద్దకు వచ్చిన మహిళలకు ఉన్నంత వరకు సౌకర్యాలు కల్పించామన్నారు. మంచినీళ్లు, కుర్చీలు వేయించడం జరిగిందన్నారు. అందరూ ఒకేసారి రావడంతో కూర్చునేందుకు పూర్తిస్థాయిలో వసతి కల్పించలేదని తెలిపారు.

**- ఈకేవైసీ చేయకపోతే రూ.500కి గ్యాస్ రాదంట: మహిళ**



గ్రామాల్లో గ్యాస్ ఏజెన్సీ వద్ద ఈకేవైసీ అప్‌డేట్ చేయించు కోకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తాన్న రూ.500 గ్యాస్ సిలిండర్ రాదంటూ మాట్లాడుకోవడంతో చేసేదేమీ లేక ఉదయాన్నే గ్యాస్ ఏజెన్సీ వద్దకు వచ్చి అప్‌డేట్ చేయించు కున్నోళ్లకే ఇస్తున్నారం అనడంతో చేసేదేమీ లేక మూడు రోజుల నుంచి ఈకేవైసీ అప్‌డేట్ కోసం పడిగాపులు కాయాల్సి వస్తుందని తెలిపారు.

## 19 నుంచి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్

**పాల్వంచ, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:**



ఈ నెల 19, 20, 21 తేదీల్లో పాల్వంచ డీఏవీ పాఠశాలలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహించనున్నట్లు వెంకటేశ్వరచారి అన్నారు. మంగళవారం డీఏవీ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లా నలుమూలల నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి సుమారు రెండు వేల మంది విద్యార్థులు ఈ సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనే అవకాశం ఉందని అన్నారు. ముఖ్యంగా సమాజం కోసం శాస్త్ర సాంకేతిక రంగం అనే అంశాన్ని, దానిని ప్రధాన అంశంగా తీసుకొమన్నారు. ఉప అంశాలుగా ఆరోగ్యం, సమాచారం, రవాణా, వ్యవసాయం, జీవన విధానం పర్యావరణ కాంపటీకేషన్ థింకింగ్‌లో ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో అన్ని పాఠశాలలకు చెందిన హెచ్‌ఎంలు విద్యార్థులను తగు రీతిలో సిద్ధం చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు, సాయికృష్ణ, సంపత్‌కుమార్, ప్రకాష్, కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

-భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగవద్దు
-గోదావరిలోకి వెళ్ళకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలి
-రెండు లక్షల లడ్డూలను సిద్ధం చేయండి
-ఈ నెల 18లోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
-మద్యం అమ్మకాల నిలుపుదలకు చర్యలు తీసుకోవాలి
-హోటల్స్‌లో తిను బండారాలను తనిఖీ చేయాలి
-జిల్లా కలెక్టర్ ప్రియాంక అల





**భద్రాచలం ప్రభాతవార్త:** ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సెక్టార్లకు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. మంగళవారం భద్రాచలం ఆర్డిఓ కార్యాలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 22వ తేదీ సాయంత్రం తెప్పోత్సవం, 23వ తేదీ ఉదయం స్వామివారి ఉత్తర ద్వారా దర్శనం కార్యక్రమాలు వీక్షణకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులు సకాలంలో పూర్తి చేయాలని చెప్పారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా బారికేడింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. గోదావరి లోతును తెలియజేయు విధంగా ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. 22వ తేదీన నది ఐలాండ్‌లో బాణాసంచాలు కాల్చుటలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. భద్రాచలం విచ్చేయు భక్తులకు స్వామివారి ప్రసాదాలు అందించడానికి వీలుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. రెండు లక్షల లడ్డూలను సిద్ధం చేయాలని సూచించారు. ఈనెల 18వ తేదీ వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. దేవస్థానం, స్నానాల ఘాట్ వంతెన, కరకట్టలను విద్యుద్ధి కరణ చేయాలని చెప్పారు. మొత్తం మండపాన్ని 7 సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కు బారి కేడింగ్ చేయాలని చెప్పారు. భద్రాచలం వచ్చే భక్తులకు సమాచారం అందించేందుకు ప్రధాన కూడళ్ళలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. 22, 23 రెండు రోజులు అత్యంత ముఖ్యమైన రోజులని, అధికారులు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సురక్షిత మంచినీరు, ఆహార పదార్థాలను తనిఖీ చేయాలని, మిషన్ భగీరథ, పౌరసరఫరాలు, ఆరహార తనికీ అధికారులను ఆదేశించారు. తెప్పలోనికి, అనుమతించే వ్యక్తులకు పాసులు జారీ చేయాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని డిపిఓకు సూచించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో భక్తులకు సురక్షిత మంచినీరు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని, మంచినీటి పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. లాంచ్ యొక్క పటిష్టతను తనిఖీ చేసి ఇరిగేషన్ అధికారులు ధ్రువీకరణ నివేదిక అందజేయాలని చెప్పారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పర్ణశాలకు కూడా అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రాచలం బస్టాండ్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని చెప్పారు. బస్టాండ్ పరిశుభ్రంగా ఉంచాలని అదనపు సిబ్బంది ఏర్పాటు ద్వారా పారిశుద్ధ్య కార్యక్రామలు చేపెట్టాలని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోలన రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటుతో పాటు తగినన్ని మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. దేవాలయ పరిసరాల్లో ఆరు అత్యవసర వైద్య చికిత్సా కేంద్రాలు ఏర్పాటుతో పాటు 25 మంది డాక్టర్లు, 85 మంది పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర సేవలకు బెడ్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. 22, 23 తేదీల్లో మద్యం అమ్మకాలు నిలిపివేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. సమీప రాష్ట్రంలో జిల్లాకు సరిహద్దునున్న ప్రాంతంలో మద్యం అమ్మకాలు నిలపుదలకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే 22, 23 తేదీల్లో మాంసపు విక్రయాలు నిలుపుదల చేయాలని చెప్పారు. పార్కింగ్, ట్రాఫిక్ ఆంక్షలు ఆర్డీఓ, పోలీసులు పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేఉండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. విద్యుత్ సమస్య వస్తే తక్షణమే సరఫరా చేసేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలన్నారు. హోటల్స్‌లో తిను బండారాలను తనిఖీ చేయాలని, అధిక ధరలకు విక్రయించకుండా ధరలు నిర్ణయించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పిఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్ రాజు, డిఆర్ఓ రవీంద్ర నాథ్, దేవస్థానం ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీఓ మంగీలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తర ద్వారా దర్శనం, దేవస్థానం, తెప్పోత్సవం జరుగు ప్రాంతాలను పరిశీలించారు. చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మండపంలో భక్తులు తిలకించేందుకు ఎల్ఈడీ టీవీలు ఏర్పాటు చేయాలని చెప్పారు.

## రాఘవ అక్రమ భూములను విక్రయిస్తే అడ్డుకుంటాం

- లాక్కున్న భూములను వెంటనే బాధితులకు ఇవ్వాలి



**పాల్వంచ, డిసెంబర్ 12 – ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తనయుడు రాఘవేందర్‌రావు అక్రమ భూములను విక్రయించి ఈ ఊరిని, ఈ ప్రాంతాన్ని వదిలి వెళ్లాలనే యోచనలో ఉన్నాడని, రాఘవ అక్రమ భూములను విక్రయిస్తే అడ్డుకుంటామని, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని టీడీపీ నాయకుడు కనగాల అనంతరాములు అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బాధితుల ఇంటిని కూడా లాక్కొని కూలగొట్టేశారు. ఎన్నో అరాచకాలు, దుర్మార్గాలు ఉన్నాయి. చాలా మంది నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వారం రోజులు కావస్తుంటే వెంటనే ఎవరి వద్ద నుంచి అయితే లాక్కున్నారో ఆ భూములను విక్రయించాలని చూస్తున్నారు. వనమా రాఘవ చేసే అక్రమాలపై అడ్డుకట్ట వేయాలి. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రత్యేక చొరవ చూపాలి. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి. ఇందుకు కారణమైన రాఘవకు తగిన శాస్తి జరగాలి. దాదాపు వందల ఎకరాలు పాల్వంచలో ఆక్రమించారు. బీసీఎం రోడ్‌లో అయ్యప్ప గుడి ఎదురుగా పూలకుండీలు పెట్టిన స్థలం 600 గజాలు అది ప్రభుత్వ భూమే. అది వనమా హయాంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అది బినామీ పేరు మీద మార్చి తర్వాత వీళ్లు లాక్కున్నారు. ఇప్పటికీ వనమా కోడలు ఆ భూమిలో కిరాయి తీసుకుంటున్నారు. ఇప్పుడు ఆ భూమిని అమ్మడానికి బేరం పెట్టారు. గజం రూ.లక్ష చొప్పున రూ.6 కోట్లకు అమ్ముతున్నారు. ఎందుకని అడిగితే దళితబంధులో తాము తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వాలని విక్రయిస్తున్నట్లు చెప్తున్నారు. నవభారత్‌లో 2 ఎకరాలు (ఎసైండ్ ల్యాండ్), తెలంగాణ నగర్ పక్కన 1 ఎకరం భూమి (ఎసైండ్ ల్యాండ్) ఇలా వందలాది ఇళ్ల స్థలాలు, భూములను లాక్కొని అమ్ముకుంటున్నారు. ప్రభుత్వం మారిన క్రమంలో ఈ ఇంటి స్థలాలు, భూములను అమ్మేయాలని చూస్తున్నారు. సగానికి సగం అయినా అమ్ముకొని ఈ ఊరిని, ఈ ప్రాంతాన్ని అమ్మి వెళ్లాలని సిద్దంగా వనమా రాఘవ ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా రాఘవ చేతిలో మోసపోయిన వారు, ఇంటి స్థలాలు పోగొట్టుకున్న వారు ఎవరైనా ఉంటే మా వద్దకు, ఎమ్మెల్యే కూనంనేని వద్దకు కానీ, ప్రతిపక్షాల వద్దకు ఎక్కడికైనా వెళ్లి చెప్పండి, మీ తరపున మేం పోరాటం చేస్తాం, మీకు న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు.






## ఖమ్మం పట్టణ స్తంభాద్రి పురోహిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన



**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:** ఖమ్మం పట్టణ స్తంభాద్రి పురోహిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మమత హాస్పిటల్ రోడ్డు గొల్లగూడెం చెరుకూరి మామిడి తోటలో వన సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పౌరోహిత బ్రాహ్మణ కుటుంబాలు సకుటుంబ సపరివార సమేతంగా సుమారుగా 600 మందిని పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అధ్యక్షుడు మారుతీ వీరభద్ర ప్రసాద్ శర్మ, కార్యదర్శి అవధానుల కృష్ణశాస్త్రి, కోశాధికారి రంగాఉతుల దిలీప్ శర్మ, కార్యవర్గ సభ్యులు, సహాయ కార్యదర్శి జిలుగుల సతీష్ శర్మ, ముళ్ళపూడి గిరి శర్మ, ఉపాధ్యక్షులు సరస్వతీ, భట్ల శ్రీధర్ శర్మ, ఖమ్మం పట్టణ ప్రముఖ పురోహితులు, పెద్దలు ఎడవెల్లి సత్యనారాయణ, సులసా దుర్గాప్రసాద్ శర్మ, అవధానుల రామ్మోహన్ శర్మ, అవధానుల మహదేవ్ శర్మ, ఐతపు శ్రీనివాస్ శర్మ, అవదానుల రవి శర్మ, అనిల్ శర్మ, తుంగతుర్తి యుగందర్ శర్మ, అన్నా వజ్జుల ప్రసాద్ శర్మ, కొనకండి సాయిరాం శర్మ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముందుగా కార్తీక మాసం పురస్కరించుకొని గణపతి పూజ శ్రీ లక్ష్మీ దాత్రి సమేత లక్ష్మీనారాయణ కార్తీక దామోదర పూజ వేద స్వస్తి ఆశీర్వచనము అన్నప్రసాదన, ప్రముఖులకు సన్మానాలు నిర్వహించారు. పురోహిత సంఘం గుర్తింపు ఐడెంటి కార్డు ఇవ్వడం జరిగింది.

## వన సంరక్షణ యాప్‌పై సిబ్బందికి అవగాహన

-దుమ్ముగూడెం రేంజ్ కార్యాలయాన్ని సందర్శించిన ఎఫ్‌డీవో



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** అటవీ శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి వన సంరక్షణ యాప్‌పై అధికారులు అవగాహన కల్పించారు. భద్రాచలం ఎఫ్‌డీవో సయ్యద్ ముక్బుద్‌ముహుద్దీన్ మంగళవారం దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి ఇస్తున్న వన సంరక్షణ యాప్‌పై శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయం వద్ద సిబ్బంది ఉండే క్వార్టర్‌లకు చేస్తున్న మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయం చుట్టూ నిర్మిస్తున్న పెన్సింగ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం రేంజ్ అధికారి కనకమ్మ, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.




# పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన సీపీఐ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 12 :**
పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును మంగళవారం తన నివాసంలో మణుగూరు మండల సీపీఐ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగం మోహన్‌రావు,దుర్గ్యాల సుధాకర్, లక్ష్మీనారాయణ, సర్వర్, వీరయ్య, రమేష్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఉమర్, కోటి, భిక్షం, బాలస్వామి, ప్రసాద్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీ ఆధ్వర్యంలో...:**పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును మంగళవారం తన నివాసంలో మణుగూరు మండల టీడీపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసునూరి సీత, చందా మధు, మేదరమెట్ల శ్రీనివాసరావు, పసునూరి కృష్ణ, నాగేశ్వరరావు, విజయలక్ష్మీ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన డీఎస్పీ వెంకటేష్

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 12 :**



పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును మంగళవారం ఆయన నివాసంలో పాల్వంచ డీఎస్పీ ఎస్.వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్త ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

### -సీఐటీయూకి ఒక్క అవకాశం ఇవ్వాలి

### -సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మంద నర్సింహారావు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 12 :**



కొత్త ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మంద నర్సింహారావు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక శ్రామిక భవన్ సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో సీఐటీయూకి ఒక్క అవకాశం ఇస్తే పెరిక్స్ మీద ఇన్‌కాంట్యాక్స్ రియంబర్స్‌మెంట్ ఇప్పిస్తామని అన్నారు. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, టీబీజీకేఎస్ సంఘాలు సింగరేణి సంస్థలో ప్రైవేటీకరణ విధానాలను అడ్డుకోలేక పోయాయన్నారు. ఈ సమావేశంలో బి.మధు, బ్రహ్మాచారి, ఏజే రమేష్, గద్దల శ్రీను, కొడిశాల రాములు, రాంమూర్తి, విల్సన్, సుమన్, ప్రభాకర్‌రావు, రాంబాబు, ముజాఫర్, ఉప్పుతల నర్సింహారావు, సంత్రపల్లి సాబంశివరావు, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

### -మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 12 :**



నేడు పినపాక నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఉదయం 9 గంటలకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం మణుగూరులో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన మంగళవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశానికి పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## ఏఐటీయూసీ పెద్దన్న పాత్ర

### -మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 12 :**




వేజ్‌బోర్డు ఒప్పందంలో జాతీయ సంఘాలను కలుపుకుని ఏఐటీయూసీ పెద్దన్న పాత్ర పోషించి లాభదాయకమైన వేతన ఒప్పందం చేసిందని ఆ యూనియన్ మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన మంగళవారం పీకే ఓసీ-2లో జరిగిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. టీబీజీకేఎస్ సింగరేణిలో గుర్తింపు సంఘంగా గెలిచిన తర్వాత నూతన ఒక్క బొగ్గు బావి కూడా ప్రారంభించలేదన్నారు. మణుగూరు ఏరియాలో అరాచక పాలన కొనసాగుతుందన్నారు. కార్మికులు తమ సమస్యలు నోరు విప్పి చెప్పుకోలేని విధంగా ఉందన్నారు. ఏరియాలో ప్రైవేటీకరణ శరవేగంగా జరుగుతోందన్నారు. ఈ నెల 27న జరగనున్న సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించాలని కోరారు. ఈ నెల 15న పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు ఏఐటీయూసీ జనరల్ బాడీ సమావేశంలో నిర్వహించనున్నట్లు ఈ సమావేశానికి పెద్ద ఎత్తున సింగరేణి కార్మిక వర్గం హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాంనర్సయ్య, మేకల ఈశ్వర్‌రావు, ఆవుల నాగరాజు, గంగాధర్‌రావు, సుభాని, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన లయన్స్ క్లబ్ నేతలు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 12 :**
పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును మంగళవారం తన నివాసంలో మణుగూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత ఎమ్మెల్యే పాయంకు పూల గుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ పిల్లారిశెట్టి హరిబాబు, గాజుల రమేష్‌కుమార్, డాక్టర్ దుస్సా సమ్మయ్య, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, మీరా హుస్సేన్, అడబాల నాగేశ్వరరావు, బేతంచర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేశాం

### -మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 12 :**



సింగరేణి ఎన్నికల్లో గతంలో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలకు కూడా అమలు చేయించామని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన మంగళవారం కొండాపురం భూగర్భ గనిలో జరిగిన గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను గెలిపించాలని కోరారు. నిరంతరం కార్మికులకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్య పరిష్కారానికి టీబీజీకేఎస్ అండగా నిలిచిందన్నారు. కోల్ ఇండియాలోని లేని హక్కులను సింగరేణిలో సాధించామని అన్నారు. జాతీయ సంఘాలు పోగొట్టిన హక్కులు తిరిగి సాధించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అబ్దుల్ రవూఫ్, నాగెల్లి వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, చాంద్‌పాషా, ప్రసాద్, శ్రీనివాస్, శ్రీనివాసరావు, రత్నం, అజీజ్, పవన్‌కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ వర్కర్లు నిర్దేశిత పనులు చేయాల్సిందే

### ఎంపిఓ వెంకటేశ్వరరావు

**పినపాక, డిసెంబర్ 12, ప్రభాతవార్త**





మండల పరిధిలోని గ్రామ పంచాయతీలో పని చేసే మల్టీ పర్పస్ వర్కర్లు ఉన్నతాధికారులు నిర్ణయించిన సమయాల్లో తమకు అప్పగించిన పనులను నిర్వహించాలని మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో మల్టీ పర్పస్ వర్కర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీలో పని చేసే వర్కర్లు ఉదయం ఆరు గంటల్లోపు విధులకు హాజరై ఉదయం 11 గంటల వరకు పని చేయాలని, మళ్లీ మధ్నాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు తమకు కేటాయించిన విధుల్లో హాజరు అవ్వాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో పంచాయతీ పనులు నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో ఎవరైనా బాధ్యతా రహితంగా ఉంటే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి రోజు చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కల సంరక్షణ, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బ్లీచింగ్ పనులు సైతం నిరంతరం చేపటాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మల్టీ పర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

# ఉర్సులో 'గుభాళించిన' మతసామరస్యం

**-కులమతాలకు అతీతంగా ఉర్సులో పాల్గొన్న భక్తులు-గుర్రపు బగ్గీలు, ఒంటెలు, ప్రత్యేక వాహనాల్లో నిషానీల ఊరేగింపు**

**-ఆకట్టుకున్న దేశీయ సాంప్రదాయ, కొమ్ము నృత్యాలు -ఆధ్యాత్మికతను సంతరించుకున్న ఇల్లెందు ప్రాంతం**

## -ఉర్సు జులూస్‌లో అయ్యప్ప మాలధారులు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

మతసామరస్యానికి ప్రతీక..శాంతికి నిలయం..క్రమశిక్షణకు ప్రతిరూపమే ఇల్లెందులో ప్రతి యేటా నిర్వహిస్తున్న హజరత్ నాగుల్‌మీరా మౌలా చాంద్ దర్గా షరీఫ్ ఉర్సు వేడుకలు. కార్తీక మాసం చివరి అమావాస్యనాడు ఈ



ఉర్సు మహోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు దర్గా నిర్వాహకులు. ఉర్సోత్సవంలో ఎల్లలు తెంచుకొని మరీ కులమతాలకు అతీతంగా దేశ నలుమూలల నుంచి భక్త జనం ఇల్లెందు దర్గాకు పోటెత్తుతారు. రెండు రోజుల్లో భాగంగా మొదటి రోజు గంధోత్సవంతో ప్రారంభమయ్యే ఈ వేడుకలు రెండవ రోజు దేవతా మూర్తుల (నిషానీలు) ఊరేగింపుతో పట్టణమంతా భక్తిపారవశ్యంతో పరిఢవిల్లుతుంది. కుల, మత తమ పర బేధాభిప్రాయాలు లేకుండా నమ్మికొలిచిన వారింట కష్టాలు తొలగి సుఖసంతోషాలతో ఆ కుటుంబం



విరాజిల్లుతుందనే నమ్మకంతో భక్తులు ఈ వేడుకల్లో పాల్గొంటున్నారు. పట్టణంలోని సత్యనారాయణపురం అటవీ ప్రాంతంలో వెలసిన హజరత్ నాగుల్‌మీరా మౌలా చాంద్ దర్గాషరీఫ్ ఆలయం అనునిత్యం ఆధ్యాత్మికత చింతనతో భక్తులపాలిట కొంగుబంగారమైందనే చెప్పొచ్చు.



రాష్ట్రంలోని నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర, ఢిల్లీ, ఛత్తీస్‌ఘడ్, రాజస్తాన్ ఇలా అనేక రాష్ట్రాల నుంచి ఉర్సు వేడుకల్లో పాల్గొనేందుకు భక్తులు అశేషంగా హాజరవుతున్నారంటే అతిశయోక్తి కాదనే చెప్పొచ్చు. రెండు రోజులపాటు జరిగే ఈ ఉర్సు వేడుకలతో మతాలకు తావులేకుండా మానవత్వం పరిఢవిల్లుతుందనే చెప్పొచ్చు. మంగళవారం 21వ ఉర్సు వేడుకలు ఆద్యాంతం ఆధ్యాత్మికతను సంతరించుకుని భక్తజనానికి కనువిందు చేసింది.

ఉర్సోత్సవం..కమనీయం..రమణీయం.నయనానందకరం



ఉర్సు వేడుకల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని నెం.2బస్తీలోగల హజరత్ నాగుల్ మీరా దర్గా షరీఫ్ నుంచి సత్యనారాయణపురం అటవీప్రాంతంలోని దర్గాకు దేవతామూర్తులను (నిషానీలను) ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ



జులూస్‌లో నిషానీలను గుర్రపు బగ్గీలు, ఒంటెలు, ప్రత్యేక వాహనాలపై పట్టణంలోని ప్రధాన రహదారితో పాటు ఆమ్‌బజార్, కొత్తబస్టాండ్ మీదుగా దర్గాకు చేరుకున్నారు. ఉర్సు వేడుకల్లో భాగంగా భక్తులు తెల్లని వస్త్రాలను ధరించడం శాంతికి చిహ్నంగా నిలవడంతో పాటు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తుందనే చెప్పొచ్చు. కులమతాలకు అతీతంగా సాంప్రదాయాలు ఉట్టిపడేలా కొమ్ముడప్పు నృత్యాలు, ముస్లీం సోదరులు ఆలపించే పాటలు, ప్రత్యేక డప్పు వాయిద్యాలతో



సాగిన జులూస్‌తో పట్టణమంతా ఆహ్లాదభరితంగా మారడంతో పాటు ఆధ్మాత్మిక శోభను సంతరించుకుంది. పురవీధుల్లో నిషానీలను దర్శించుకుంటూ తమ కష్టాలు తీరాలంటూ వేడుకున్నారు. సాయంత్రం దర్గాకు చేరుకున్న నిషానీలకు ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మినారాయణ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పచ్చదనంతో పరిఢవిల్లే అటవీప్రాంతంలో ఆధ్మాకతకు,



మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న దర్గాలో పూజలు నిర్వహించేందుకు ఆ దేవతామూర్తుల ఆశీర్వాదం పొందేందుకు భక్తులు పోటెత్తారు. దారులన్నీ దర్గావైపే అన్నట్టుగా భక్తజనంతో దర్గా రహదారి మొత్తం కిక్కిరిసిపోయింది. ఉర్సు వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలను సైతం ఏర్పాటు చేశారు. అనంతరం రాత్రి ప్రత్యేక ఖవ్వాలి కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేశారు.




## సమస్యలను పరిష్కరించాలని తపాల కార్మికుల సమ్మె



ఇల్లందు,అర్బన్,డిసెంబర్12, ప్రభాతవార్త:

తపాల శాఖలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు దేశవ్యాపితంగ గ్రామీణ తపాల ఉద్యోగులు మంగళవారం నుంచినిర్వధిక సమ్మెను చేపట్టారు.అందులో భాగంగ ఇల్లందు పోస్టాఫీస్‌లో పరిధిలో పనిచేస్తున్న జీడీఎస్ ఉద్యోగులు సమ్మె చేసారు.ఈ సందర్భంగ ఏఐడీయుసీఅధ్యక్షుడు ఖాజామొయి నుద్దీన్,డీప్యూటి కార్యదర్శి సంపత్‌కుమార్‌లు మాట్లాడుతూ,జీడీఎస్ ఉద్యోగులకు 8 ఎనిమిది గంటల పనిదినాలను కలిపించటంతో పాటు,ఫించన్ సౌకర్యం,రూ.5లక్షల గ్రూప్ ఇన్సూర్యేన్సు,గ్రాట్యీటి రూ.5లక్షలకు పెంపు,కుటుంబసభ్యులకు వైద్యసదుపాయం,నగదుగా మార్చుకునే వేతనంతో కూడిన 180 రోజుల సెలవులు,ప్రతి 12 ఏళ్ళకు ఒకసారి సర్వీస్‌కు అదనపు ఇంక్రిమెంట్లు తదితర సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలనిఅప్పటి వరకు సమస్యను కొనసాగిస్తామన్నారు.ఈ సమ్మెలో ఎండీ ఖాసీం,శ్రీనివాస్‌రావు,జానకి రామారావు, అమృతం, శ్రీనివాస్ రావు, హారీన్, గణేష్, వటాన్ జరీనా,ఏదీపిక,పరాన్ ఆక్తర్ తదితరులు పాల్గొన్నారు.

## వీరయ్య కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేత



కామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామంలో మృతి చెందిన పోలే పంగు వీరయ్య కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, గ్రామ శాఖ నాయకులు మంగళవారం పరామర్శించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగఢ సానుభూతిని తెలియజేసి కాంగ్రెస్ పార్టీ అండదండలు ఎప్పటికీ ఉంటాయని మనోధైర్యం కల్పించారు.అనంతరం గ్రామ శాఖ తరపున రూ.10వేలను ఆర్థిక సాయంగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, నాయకులు నాగండ్ల వెంకటేశ్వర్‌రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు వల్లభనేని అశోక్, పంచాయతీ పాలకమండలి సభ్యులు శిలా సాగరపు నాగేశ్వరరావు, కుర్ర శ్రీకాంత్, దండుగల నాగయ్య, బంక నాగేశ్వరావు, మాతంగి భాను, దైద ప్రేమ్ కుమార్, మాల పోలు లింగరాజు, దాసరి మధు, కుమార్ ,సిరిపంగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



కామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జల్ల కమల్ (29) మృతి చెందగా వారి భౌతిక దేహం పై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మంగళవారం నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులు ను ఓదార్చి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాలోత్ సరిరామ్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, ఉప సర్పంచ్ బానోతు బాబు నాయక్. యూత్ కాంగ్రెస్ నాయకులు దేవుళ్ళ రామకృష్ణ, నాగళ్ళ వెంకటేశ్వరరావు, భూక్య బాలు నాయక్, భూక్య కిషన్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ జల్లా శ్రీనివాస్, బానోతు చిన్నానాయక్, మాజీ సొసైటీ డైరెక్టర్ బానోతు సంతు నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు వల్లభనేని అశోక్, మాలోత్ ప్రేమ్ కుమార్,శిలా సాగర్‌పు నాగేశ్వరావు, మాలోతు బావుసింగ్, లాల్ సింగ్, మాలోతు సర్వను, బానోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపవద్దు



కామేపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్త :

కుష్టు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వ్యాధిగ్రస్తుల పట్ల ఎవరు కూడా వివక్షత చూపవద్దని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎల్.ప్రవీణ, డిప్యూటీ పీఎంవో సకల రెడ్డి కోరారు.కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం రాష్ట్ర బృందం సందర్శించింది.ఈ సందర్భంగా కుష్టు రోగులకు అందిస్తున్న వైద్యసేవల వివరాలను, వారి ఆరోగ్య పరిస్థితిని,అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలను, చికిత్స నివారణ చర్యలను వివరించారు.మొద్దు బారిన మచ్చలను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందించినట్లయితే పూర్తిగా నివారించవచ్చును అన్నారు.ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా అందజేస్తున్న వ్యాధిగ్రస్తుల వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్టేట్ టీమ్ కి



సంబంధించిన లోకేందర్, నరసింహ రెడ్డి,లూద్ మేరీ,అరుణ,భోజ్య, కృష్ణ, స్థానిక డాక్టర్లు నెల్లూరి చందన, జి.శిరీష, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలు, రోడ్లును పరిశీలించిన ఎమ్మెల్యే

దమ్మపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త: అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం మండలంలో పర్యటించారు. ఈ క్రమంలో ఇటీవల సంభవించిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మండలంలో నష్టపోయిన పంటలను, దెబ్బతిన్న రహదారులను జారె పరిశీలించారు. ముందుగా ఆయన మండలంలోని మొద్దులగూడెం సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ ఏకులపోతుమ్మ తల్లి దేవాలయాన్ని, దమ్మపేటలో వేంచేసి ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కాగా అల్లిపల్లి, మందలపల్లి, మొద్దులగూడెం, మల్కారం, నాచారం, గుత్తవారిగూడెం, దమ్మపేట గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న అరటి, వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి నష్టాన్ని



అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న వ్యవసాయ అధికారులతో మాట్లాడి పంట నష్టాన్ని అంచనా వేసి నమోదు చేయాలని పేర్కొన్నారు. దమ్మపేట శివాలయం సమీపంలో కోతకు గురైన రోడ్డును పరిశీలించి త్వరితగతిన మరమ్మత్తులు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా మల్కారంలో నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని జారె ప్రారంభించారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే గెలిచిన అనంతరం



తొలిసారిగా గ్రామాలకు వచ్చిన జారెకు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలపాటి రామచంద్రప్రసాద్, చిన్నంశెట్టి యుగంధర్, కోటగిరి సత్యనారాయణ, సైదా, గుత్తా రాజా, పర్వతనేని ప్రసాదన, కెవి, ఎల్లిన రాఘవరావు, కక్కిరాల రమేష్, ఎడిఎ అఫ్జల్ భేగం, ఎట చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు ప్రజాపంథా ఆధ్వర్యంలో వినతి



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త: మిచౌంగ్ తుఫాన్ బాధితులను ఆదుకోవాలని కోరుతూ సిపిఐఎంఎల్ ప్రజాపంథా, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాపంథా నాయకులు మాట్లాడుతూ తుఫాన్‌తో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, తిరిగి రబీ పంటలకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలని, అవసరమైన ఎరువులు, పురుగు మందులు ఉచితంగా ఇవ్వాలని, పశువులు నష్టపోయిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని, తుఫాన్‌ల నుండి పంటలకు రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోకినేపల్లి ప్రభాకర్, కంగాల కల్లయ్య, భూలక్ష్మి, బుచ్చిరాజు, గోవిందరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాగులగుంపులో సెమీక్రిస్మస్ వేడుకలు

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:



నాగులగుంపులోని సియోను ప్రార్ధన మందిరంలో సెమీక్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రార్ధనా మందిరాన్ని రంగులతో అలంకరించారు. పలు గ్రామాలకు చెందిన విశ్వాసులు పాల్గొని కొవ్వొత్తుల వెలుగులలో ప్రార్ధనలు చేస్తూ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో మల్లాయిగూడెం సర్పంచ్ నారం రాజశేఖర్, పాస్టర్‌లు సియోను కుమార్, ప్రకాషరావు, ప్రభాకరరావు, నెహ్రూ చంద్రం రాజు, దేవదాసు, జాన్‌రాజు, దేవ సహాయం, సియోను కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నిప్పంటుకుని వ్యక్తి మృతి

పెనుబల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త: మండల పరిధిలోని బ్రహ్మలకుంట గ్రామానికి చెందిన భూష పుల్లయ్య (60)కు ప్రమాదవశాత్తు నిప్పంటుకుని చికిత్స పొందుతూ మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... పక్షవాతం వచ్చి, కాళ్ళు, నోరు పడిపోయిన పుల్లయ్య ఈ నెల 10వ తేదీ రాత్రి నిద్రించేటప్పుడు చలి తీవ్రత దృష్ట్యా మంచం క్రింద కుంపటి పెట్టి పడుకున్నాడు. రాత్రి గం. 11ల సమయంలో తాను కప్పుకున్న దుప్పటి ప్రమాదవశాత్తు కుంపటి మీద పడి కాలి పుల్లయ్య మీద పడగా కాళ్ళు, నడుము వరకు కాలుతుండగా పక్క గదిలో ఉన్న భార్య గమనించి మంటలను ఆర్పి వెంటనే చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారని భార్య మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీస్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## భక్తులకు కార్తీక అన్నసమారాధన



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త: పట్టణ సమీప జంగారెడ్డిగూడెం రోడ్‌లోని నందమూరినగర్‌లో వేంచేసి ఉన్న వీరాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఘనంగా కార్తీక అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. పలు రకాల పండ్లతో స్వామివారికి అభిషేకం చేశారు. సహస్రనామార్చనలు జరిపారు. మధ్యాహ్నం స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. దాదాపు 1600ల మంది భక్తులు ఈ కార్తీక అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## కొబ్బరి విజ్ఞాన యాత్రలో స్థానిక రైతులు



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త: తమిళనాడులో జరుగుతున్న కొబ్బరి రైతుల విజ్ఞాన యాత్రలో స్థానిక రైతులు పలువురు పాల్గొన్నారు. ఈ క్రమంలో తమిళనాడులోని పొల్లాచిలో కొబ్బరి తోటలు, అనుబంధ పరిశ్రమలను సందర్శించారు. అదే విధంగా కొబ్బరి పంట నుండి తయారు చేస్తున్న ఉత్పత్తులను పరిశీలించారు. కొబ్బరి చిప్స్, కొబ్బరి పాలు, కొబ్బరి పొడి, నీర, కొబ్బరి నీళ్ళను ఏడాది పాటు నిల్వ ఉంచి ప్యాకెట్స్, సీసాల ద్వారా ఎలా విక్రయాలు చేస్తున్నారో పొల్లాచిలోని కొబ్బరి బోర్డు అధికారులు చూపించారు. ఈ కార్యక్రమంలో రైతులు పలువురు పాల్గొన్నారు.

## గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె

అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త: పలు డిమాండ్‌ల సాధనకై గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం స్థానిక తపాలా కార్యాలయం వద్ద చేపట్టిన కార్యక్రమంలో తపాలా ఉద్యోగులు మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సు లన్నింటిని అమలు చేయాలని, 8గంటల పని, పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలను కల్పించాలని, సీనియార్టీలను బట్టి ఇంక్రిమెంట్‌లు, పదోన్నతులు కల్పించాలని, ఇన్సూరెన్స్ కవరేజీ రూ.5లక్షలకు పెంచాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, అందరికి హడక్ పెన్షన్ మంజూరు చ ఏయాలని, సాంకేతిక పరిజ్ఞాన పరికరాలను పోస్టాఫీస్‌లకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరియం జ్యోతి, దూర్వాసరావు, నవీన్, లాల్‌అహ్మద్, శ్రీకాంత్, ఫైజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి



దమ్మపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త: మిచౌంగ్ తుఫాన్‌తో నష్టపోయిన రైతులను సత్వరమే ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మొజాహుద్దీన్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం నాయకులు అమర్లపూడి రాము మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వలన వందలాది ఎకరాలు రైతులు నష్టపోయారని అన్నారు. రైతులకు చేతికందే సమయంలో తుఫాన్ తీవ్ర నష్టం మిగిల్చిందన్నారు. కనుక తుఫాన్ బాధిత రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, తడచిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరలకు కొనుగోలుచేయాలన్నారు. ఈకార్యక్రమంలో తాటి సత్యం, కుర్సం ముత్యాలరావు, రాముడు, సీతారాములు, జగన్నాధం, సంజీవరావు, లక్ష్మయ్య, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జారెను కలిసిన ఉపాధిహామీ సిబ్బంది



దమ్మపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త: అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణను ఉపాధిహామీ సిబ్బంది పలువురు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన గండుగులపల్లికి ఉపాధిహామీ ఎపిఓలు, ఇసిలు, టిఎలు, సిఓలు, ఎఫ్‌ఎలు చేరుకొని ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెఎసి చైర్మన్ వేముల సుధాకర్, కోశాధికారి జిడిఆర్ పట్నాయిక్, టిఎ అసోసియేషన్ కోశాధికారి రాఘవరావు, ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంగోతు రాంబాబు, దారా రవి పాల్గొన్నారు.

## కర్మాగారం నుండి వరదగా వస్తున్న కలుషిత నీరు ఆందోళన చెందుతున్న రైతులు

దమ్మపేట, డిసెంబర్ 12 ప్రభాతవార్త:





మండల పరిధిలోని అప్పారావుపేట పామాయిల్ కర్మాగారం నుండి బయటకు వస్తున్న కలుషిత బ్లాక్ వాటర్‌తో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పామాయిల్ కర్మాగారంకు సరైన గోడ వసతులు లేక పోవడంతో కర్మాగారం నుండి వస్తున్న బ్లాక్‌వాటర్‌ని రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న పొలాల్లోకి వస్తున్నాయి. దీంతో పంటలు చనిపోతున్నాయని పట్టించుకునే వారే లేరని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ఈ కలుషిత నీరు చెరువుల్లోకి చేరడం వాటిని పశువులు త్రాగడం వలన వాటికి అనేక వ్యాధులు వస్తున్నాయని చెబుతున్నారు. ఏది ఏమైనా రైతులు, పశు యాజమానులు ఇబ్బందులు పడకుండా కలుషిత నీటిని పొలాల్లోకి రాకుండా కర్మాగార యాజమాన్యం పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు.

# అశోక్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

కారేపల్లి,డిసెంబర్ 12, ప్రభాతవార్త :
మండలంలోని భాగ్యనగర్ తండా గ్రామ పంచాయితీ పరిధిలోని లావుడ్యా తండా గ్రామానికి చెందిన కోదాడ యూనియన్ బ్యాంక్ మేనేజర్ స్వర్గీయ గుగులోత్ అశోక్ కుటుంబ సభ్యులను మంగళవారం వైరా శాసనసభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్ మంగళవారం పరామర్శించి అశోక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్ కుటుంబ సభ్యులకు తమ పూర్తి సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, ఈ కుటుంబాన్ని ఆదుకుంటామని కొండంత భరోసా కల్పించారు. అనంతరం అశోక్ మృతి సంఘటన వివరానలు తండ్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గుగులోత్ బాబును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, పార్టీ మండల అధ్యక్షుడు



తలారి చంద్రప్రకాష్, దేవస్థానం చైర్మన్ పర్సా పట్టాబి రామారావు, పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి వీరప్రతాప్, సీనియర్ నాయకులు తోటకూరి రాంబాబు, గుండ్ల జగన్నాథం, గుడిపూడి తిరుమలరావు, కడియాల సుధాకర్, చాగంటివెంకటేశ్వర్లు(చిన్నా), నునావత్ గన్యా, భూక్యా రాంబాబు, హర్షనా యక్, హీరాలాల్, గుగులోత్ భీముడు, గుగు లోత్ నాగవేణి, టీడీపీ నాయకులు పోలూరి రామా రావు, దారావత్ భద్రునాయక్ పాల్గొన్నారు.

# శ్రీరాజరాజేశ్వరి స్వామి దేవాలయం, శివాలయంలో రుద్రాభిషేకాలు

వైరా,డిసెంబర్12,ప్రభాతవార్త:
వైరా మండల కేంద్రంలోని శృంగేరి జగద్గురు మహాసంస్థానం శ్రీజ్ఞానానందనాథాశ్రమం, రాజరాజేశ్వరి సమేత శ్రీరాజరాజేశ్వరి స్వామి దేవాలయం, పాత శివాలయంలో ఉదయం 5గంటల నుండి మహాన్యాస రుద్రాభిషేకాలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో శివుడికి అన్నాభిషేకం నిర్వహించారు. కార్తీక





మాసోత్సవంలో చివరి రోజు సోమవారం కావడంతో మండలంలోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. తెల్లవారుజామున తలంటు స్నానాలు ఆచరించి శివుడిని అన్నాభిషేకం నిర్వహించారు. కార్తీక మాసోత్సవంలో చివరి రోజు సోమవారం కావడంతో మండలంలోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. భక్తులు తెల్లవారుజామునే తలంటు స్నానాలు ఆచరించి శివుడిని దర్శించుకొని పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. అర్చకులు కేతముక్కల సురేష్‌కుమార్ శాస్త్రి వేదమంత్రాలు వల్లిసూనత శివుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. శివుడికి ఇష్టమైన రోజు సోమవారం మాస శివరాత్రి సందర్భంగా వైరా సాయిబాబా మందిరంలో ఉదయం అర్చకులు ప్రసాద్‌శర్మ వేదమంత్రాలతో మాదినేని దుర్గాప్రసాద్, సునీత దంపతులు అభిషేకాలు నిర్వహించి స్వామి వారికి



అన్నాభిషేకం(అన్న పూజ) నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఇంగువ ఉమాశంకర్‌శాస్త్రి, కేతముక్కల అనిరుద్‌శర్మ మాట్లాడుతూ చతుర్ది సోమవారం మాస శివరాత్రి ఉదయం 9గంటల నుండి మహా లింగార్చన 360 శివలింగములకు 11 సార్లు రుద్రాభిషేకములు సాయంత్రం 6గంటలకు లక్ష బిల్వర్చన మహాశివ పడిపూజ, శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ప్రీతిగా 2000 మందికి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించామని నీరాజన మంత్రపుష్పం కూష్మాండ గుమ్మడికాయ పూజ ఆదిత్యాది నవగ్రహా సమేత శ్రీమహా మృత్యుంజయ హోమం జరిపామని తెలిపారు. కార్తీక మాసంలో శివ పూజలో ఉన్న లింగార్చనకు ప్రత్యే ప్రాధాన్యత ఉందన్నారు. ఆవుపాలు పెరుగుతూ కలిపిన అన్నమును శివలింగానికి అద్ది శివుడి ఆకారం ఆకృతులను తయారు చేసి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. పసుపు కుంకుమ గంధం పూలు పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు తలంటు స్నానం ఆచరించి మడికట్టుకొని శుభ్రతతో వండిన అన్నంను భక్తులతో కలిసి వేదమంత్రోత్స రణాలు ఉచ్చరిస్తూ శివలింగానికి అది విఘ్నేశ్వరుడికి రూపంగా తయారు చేశారు. స్వామి వారికి అమ్మవార్లకు నంది వాహనానికి కన్నుల పండుగగా



అన్నంతో అభిషేకించినా అధికార ప్రాప్తి మోక్షము దీర్ఘాయువు కలుగునని భక్తులకు వివరించారు. అర్చన అనంతరం ప్రసాదంగా భక్తులు స్వీకరించి శివుడి కృపకు ప్రాప్తులయ్యారని తెలిపారు. మండలంలోని శివాలయాల్లో షిరిడి సాయిబాబా మందిరంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉదయం 5గంటల నుండే పెద్ద సంఖ్యలో భక్తులు బారు తీరారు. పూజా కార్యక్రమంలో భక్తులు కేతముక్కల హైమావతి, ఇంగువ సాయి, లలిత, సాదినేని వెంకటేశ్వరరావు, వెంకటకృష్ణారావు, వ్యాస్ సుధాకర్, ఇందిర, నిఖిల్, అవినాష్, మల్లికార్జున్, చిట్యాల పుల్లయ్య, పొడపాటి నాగేశ్వరరావు, మిద్దె సుబ్బారావు, తల్లపురెడినడ గోపాలకృష్ణారెడినడ, శ్రీనివాస్‌మూర్తి, 20 మంది వేద పాఠశాల విద్యార్థులు, అవధానులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ప్రతిఒక్కరిది

**ఘాట్ అంబాసిడర్ డాక్టర్ మురళీకృష్ణ**

వైరా,డిసెంబర్12,ప్రభాతవార్త:
వైరాలోని స్థానిక ఇందిరమ్మ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మన్సూర్ అధ్యక్షతన క్లబ్ సభ్యులు మిట్టపల్లి వెంకట రమణ, శివ నాగభూషణం ధాతృత్వంతో పాఠశాలలో వివిధ సామాగ్రి భద్రపరచడం కోసం వారికి కావాల్సిన విధంగా ఇనుప బీరువాను తయారు చేయించి పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న వారంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉన్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు వృతినత నైపుణ్యాలు కలిగి ఉన్నారని, వారి ద్వారా విద్యార్థులు మరింత చురుకుగా తయారవుతారన్నారు. ఈ పాఠశాల చాలా కొత్తగా నిర్మించింది కావడంతో గతంలో కూడా ఈ పాఠశాలలకు బ్యాగ్స్, పుస్తకాలు, డ్రస్సులు, డిజిటల్ టివిను, చైర్స్‌ను అందించడం జరిగిందని ఆయన



తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, కోశాధికారిచింతలపూడి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి వెంకటరమణ, శివ నాగభూషణం, రీజన్ సెక్రటరీ వై.బుచ్చిరామారావు, కట్ల సురేష్, ప్రధానోపాధ్యాయులు షేక్ మన్సూర్, ఉపాధ్యాయులు దయాకర్, ఎస్ఎంసి చైర్మన్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# మిర్చి తోటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు





కారేపల్లి డిసెంబర్ 12, ప్రభాతవార్త :
మండల పరిధిలోని పోలంపల్లి గ్రామ పరిధిలో సాగు చేస్తున్న మిరప పంటలను మంగళవారం మండల వ్యవసాయాధికారులు పరిశీలించి సూచనలు చేశారు. ఇటీవల తుఫాను ప్రభావం వలన నేలకు ఒరిగిన మొక్కలలో సస్యరక్షణ చేపట్టవల్సిందింగా మండల వ్యవసాయాధికారి ఉమామహేశ్వర్‌రెడ్డి తెలిపారు. దీనిలో భాగంగా కిందపడిపోయిన మొక్కలను నిలబెట్టి ఉతం ఇవ్వాలి, వర్షం వచ్చి పోయినందున ఇప్పుడు పరిస్థితులలో కాయకుల్లుడు, కొమ్మకుల్లుడు ఎక్కువగా ఆశించడం జరిగిందన్నారు. దీని నివారణకు అజాక్స్ స్ట్రాబిన్+టెబుకోనజోల్ 250మిల్లి లీటర్ లేదా ఫీకాక్సి స్ట్రాబిన్+ట్రైసైకలాజోల్ 400ఎమ్మెల్ లేదా అజాక్స స్ట్రాబిన్+డైఫైన కొనజోల్ 250మిల్లి లీటర్ పైన తెలిపినటువంటి మందులలో ఏదో ఒకదానిని వారం వ్యవధిలో 2సార్లు మొక్కలు బాగా తడిచే విధంగా పిచికారి చేయాలన్నారు. అదే విధంగా పై ముడత నల్లతామర పురుగు ఉదృతి గమనించడం కూడా జరిగిందని, దీని నివారణకు గాను బ్లూక్సిమోటామైడ్ 160ఎమ్మెల్ లేదా బ్రోప్లానలైట్ 50ఎమ్మెల్ లేదా పిబ్రోనిల్ 40గ్రాములు పైన తెలిపినటువంటి మందులను పై ముడత నల్లతామరు పురుగు ఉధృతికి వారంలో 2సార్లు పిచికారి చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి ఏఈవో ప్రమీల, పొలంపల్లి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోట మైసమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే రాందాస్



కారేపలి, డిసెంబర్ 12, ప్రభాతవార్త :
వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మంగళవారం కారేపల్లిలో పర్యటించారు. ముందుగా ఉసిరికాయలపల్లి గ్రామంలోని శ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కొలిచిన వారికి కొంగుబంగారమైన కోట మైసమ్మ తల్లి అనుగ్రహం వల్ల ఈ ఎమ్మెల్యే పదవితో ఘన విజయం సిద్దించిందని, లిఖితపూర్వకంగా ఎలక్షన్లకు ముందు కోట మైసమ్మ తల్లిని సందర్శించి ఆర్జీ పెట్టుకోవడం జరిగిందని గుర్తు చేశారు. భాగ్యనగర్‌తండా నివాసి వికలాంగుడైన బానోతు శ్రీకాంత్ ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ని కలిసి తన జీవనోపాధికి ట్రైకర్ లోన్ ఇప్పించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. బానోత్ శ్రీకాంత్‌కు భార్య ఇద్దరు పిల్లలు కలరు వృతిరీత్యా కూలి పనికి వెళ్థా ఏఎన్ఎం కోర్సును పూర్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ మండల ఎంపీడీవో చంద్రశేఖర్‌తో చరవాణిలో మాట్లాడి ట్రైకార్ లోన్ పెండింగ్ విషాలపై సమగ్రంగా చర్చించి బానోత్ శ్రీకాంత్ ధరఖాస్తును పరిశీలించి తనకు లబ్ది చేకూరేలా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిలా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, దేవస్దానం చైర్మన్ పర్సా పట్టాబి రామారావు, పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి వీరప్రతాప్, సీనియర్ నాయకులు తోటకూరి రాంబాబు, గుండ్ల జగన్నాథం, గుడిపూడి తిరుమలరావు, కడియాల సుధాకర్, చాగంటి వెంకటేశ్వర్లు (చిన్నా) నూనావత్ గన్యా, భూక్యా రాంబాబు, హర్షనాయక్, హీరాలాల్, గుగులోత్ భీముడు, గుగులోత్ నాగవేణి, టీడీపీ నాయకులు పోలూరి రామారావు, దారావత్ భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యంపేట గ్రామస్తులను ఆదుకుంటాం

### గ్రామానికి తరలివచ్చిన అధికారులు

### ఎమ్మెల్యే డా. రాఘమయి

సత్తుపల్లి, డిసెంబర్ 12,(ప్రభాతవార్త): సత్తుపల్లి మండల పరిధిలోని రుద్రాక్షిపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న సత్యంపేట గ్రామం అభివృద్ధికి ఆమెడు దూరంలో ఉందని ఈ గ్రామాన్ని గత పాలకులు పట్టించుకోలేదని, 30న జరిగిన పోలింగ్‌ను బహిష్కరిస్తున్నట్లు ప్రకటన చేయడంతో సమాచారం తెలుసుకొని ఆనాడు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డా. మట్టా రాఘమయి దయానంద్ వెళ్లి నన్ను గెలిపించండి మీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీ ప్రకారం గెలిచిన తొమ్మిదవ రోజునే సత్యంపేట గ్రామానికి ఎమ్మెల్యే డా. రాఘమయి మంగళవారం వెళ్లి తనతో పాటుగా మండలంలోని అన్ని శాఖల అధికారులను గ్రామానికి రప్పించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అక్కడికక్కడే చర్చించి పరిష్కరించి గ్రామస్తులచే శభాష్ అనిపించుకుకున్నారు ఎమ్మెల్యే రాఘమయి. సత్యంపేట గ్రామంలోని గ్రామస్తులు రోడ్డు సౌకర్యాలు , విద్యుత్ సౌకర్యాలు సక్రమంగా లేక తాగునీరు, సీసీ రోడ్లు, అంగన్‌వాడీ బిల్డింగ్‌లు,గిరిజనులకు పోడు



పట్టాలు, తదితర సమ్మెలెన్నో పట్టించుకోలేదని, అదే విధంగా బాసారం నుండి సత్తెమ్మ గుడి వరకు రహదారి లేదని తదితర సమస్యలను గ్రామానికి వచ్చిన అధికారుల సమక్షంలో గ్రామస్థులు వివరించగా, గ్రామస్థులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ కూడా తక్షణమే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు ఎమ్మెల్యే డా. రాఘమయి ఆదేశించారు. ఆనాడు ఓట్లు వేయకుండా బహిష్కరించిన గ్రామస్థులకు ఎమ్మెల్యే ఇచ్చిన హామీని గెలిచిన తరువాత నిలిబెట్టుకున్నారని ఎమ్మెల్యే రాఘమయికి మహిళలు పెద్ద ఎత్తున్న స్వాగతం పలికి ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్‌టియూసీ జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల అప్పారావు, కిలారి వెంకటేశ్వరరావు తదితరులతో పాటు పలువురు అ ధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త



## శ్రీ కాశ్మీర మహాక్షేత్ర శివాలయంలో అన్నదానం





కల్లూరు, డిసెంబర్ 12, (ప్రభాతవార్త) మండల పరిధిలోని పుల్లయ్య బంజర్‌లో గల శ్రీ కాశ్మీర మహాక్షేత్ర శివాలయంలో కార్తీక మాసం చివరి రోజు మంగళవారం నాడు సుమారు 5 వేల మంది భక్తులక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివాలయం



మేనేజర్ ఎస్‌వీడి. ప్రసాద్, సురేష్ శర్మ బృందం అభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు, సాయిన్ని రవి, కాకిత ఫణి, పెద్దబోయిన నారాయణరావు, ఏనుగు సత్యంబాబు,





కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, షేక్ యూసఫ్, ముప్పవరపు రవితేజ, గుమ్మడిదల ప్రవీణ్‌కుమార్, బొల్లం ఉపేంద్ర గౌడ్, భాగం ప్రభాకర్, బుర్రి వీరయ్య, జాబిశెట్టి శ్రీనివాసరావు, పెద్దబోయిన శ్రీనివాసరావు, బోబోలు కృష్ణయ్య, మూడు పంతులు, కె. విష్ణు, వాసిని నారాయణరావు, కిష్టంశెట్టి ఏడుకొండలు, నరసింహారావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జేవీఆర్ ఫిట్ సెక్రటరీగా ఉపేంద్రాచారి

### కార్మికులకు సౌకర్యాలు కల్పించేది టిబిజికెఎస్

### జనరల్ సెక్రటరీ రాజిరెడ్డి

సత్తుపల్లి, డిసెంబర్ 12,(ప్రభాతవార్త): సింగరేణిలో గతంలో జాతీయ సంఘాలు పోగొట్టిన ఎన్నో కార్మికుల హక్కును తిరిగి తెలంగాణ బొగ్గు గని సంఘం సాధించిందని, ఇందులో ప్రధానంగా డిపెండెంట్ ఎంప్లాయిమెంట్, మహిళలకు ఉద్యోగవకాశాలు, రిటైర్డ్ మెంట్ వయస్సు పెంపు, కార్మికుల గృహసముదాయాలకు ఏసి సౌకర్యం తదితర ఎన్నో సౌకర్యాలు కల్పించిందని ఆ సంఘంజనరల్ సెక్రటరీ రాజిరెడ్డి అన్నారు. సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో మంగళవారం ఆ సంఘం కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రజాక్ అ ధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరిగే సింగరేణి ఎన్నికల్లో జాతీయ సంఘాలకు కార్మికులకు ఓట్లు అడిగే హక్కు లేదని, ఆ హక్కు ఒక్క టిబిజికెఎస్ సంఘానికే ఉందని ఆయన అన్నారు. జేవీఆర్ ఓసీలో కార్మికులు అనుభవిస్తున్న సౌకర్యాలన్నీ టిబిజికెఎస్ సాధించిందని, పీవి నర్సింహారావు





కాలనీకి అప్రోచ్ రోడ్డు సేంక్షన్ అయిందని, కొత్తగూడెం ప్రాంతం నుండి ట్రాన్స్‌ఫర్ అయిన ఏ వ్యక్తిని దూర ప్రాంతాలకు వెళ్ల కుండా ఆపామని, రానున్న ఎన్నికల్లో బాణం గుర్తుకు కోటు వేసి కార్మికులు గెలిపించాలని రాజిరెడ్డి పిలుపునిచ్చారు.

**ఫిట్ సెక్రటరీగా ఉపేంద్రాచారి :** సమావేశం అనంతరం ఈ దిగువ తెలిపిన వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సత్తుపల్లి జేవీఆర్ ఓసీ ఫిట్ సెక్రటరీగా ఉపేంద్రాచారి మరియు సత్తుపల్లి ఇంచార్జిగా చెన్నకేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకొని జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీ ప్రాజెక్ట్ అధికారులకు నూతనంగా ఎన్నికైన ఉపేంద్రాచారి, చెన్నకేశ్వరరావులను రజాక్ ఆధ్వర్యంలో పరిచయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ రమేష్‌బాబు, బ్రాంచ్ సెక్రటరీ మాధవరెడ్డి, కిష్టారం ఫిట్ సెక్రటరీ మురళీ, ఆ సంఘంనాయకులు క్రాంతి,ఐవి రెడ్డి,కె. వెంకటేశ్వర్లుయూసఫ్, అమోష్, రవిబాబు, లింగమూర్తి, బానోత్ శ్రీనివాస్, విజయేందర్ తదితరులున్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

### తుఫాన్‌కు దెబ్బతిన్న పంటలను

### పరిశీలించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, డిసెంబర్ 12,(ప్రభాతవార్త): బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను ప్రభావం మూలంగా చేతికొచ్చిన పంటలను వర్షం మూలంగా వరి, మొక్కజొన్న మిర్చి రైతులను నష్టేట ముంచింది. వేంసూరు మండలంనే దుద్దపూడి, కందుకూరు, బర్లెపాడు, మర్లపాడు, అడసర్లపాడు గ్రామాలలో తుఫాను ప్రభావంగా 5 వేల ఎకరాలలో వరి, 150 ఎకరాల్లో మిర్చి, 350 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నటువంటి 2000 మంది రైతులు నష్టపోయారు. పైన తెలిపిన గ్రామాలలో ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ మంగళవారం ఆయా పంట పొలాలను పరిశీలించి రైతులకు జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మరియు జిల్లామంత్రుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని ఆమె అన్నారు. తెలంగాణలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం రైతు పక్షపాతి,రైతు ప్రభుత్వం అని రైతులు ఎలాంటి అధైర్యం చెందొద్దని, ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే రాఘమయి బరోసా ఇచ్చారు. అనంతరం కందుకూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మొన్న జరిగిన ఎన్నికల్లో బడా వ్యాపారవేత్త డబ్బు సంచులను ఈ గ్రామప్రజలు లెక్క చేయలేదని, ప్రజాబలం ముందు ధనబలం ఏమూలకు రాదని, ప్రజల తీర్పే నిదర్శనమని ఆమె అన్నారు.



**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే :** మండల పరిధిలోని జయలక్ష్మీపురంలో ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యం మధ్య దళారుల భారిన పడకుండా నేరుగా ఈ కేంద్రానికి తీసుకొచ్చి ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరను రైతులు ఉ పయోగించుకోవాలని డా.



రాఘమయి రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏడిఇ నర్సింహారావు, ఏవో రాంమ్మోహన్‌రావు, తహసీల్దార్ రాజు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ సున్నా రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు బండి కృష్ణారెడ్డి, వెల్ది జగన్మోహన్‌రావు, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# బొగ్గుగనుల ప్రైవేటీకరణను అడ్డుకున్నది కేసీఆర్ ప్రభుత్వమే

**-తెబొగకాసం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావ్**

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

సింగరేణిలో బొగ్గుగనుల ప్రయివేటకీరణను అడ్డుకున్నది కేసీఆర్ ప్రభుత్వమేనని తెబొగకాసం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావ్ అన్నారు. మంగళవారం ఇల్లెందు ఏరియాలోని జేకే ఉపరితలగనిలో ఏర్పాటు చేసిన ఫిట్ సమావేశానికి ఏరియా ఉపాధ్యక్షులు రంగనాథ్ అధ్యక్షత వహించారు. సింగరేణిలో నాలుగు బొగ్గు బ్లాకులను కేంద్ర ప్రభుత్వం వేలానికి పెట్టినప్పటికీ వాటిని అడ్డుకున్నది తెబొగకాసమేనని పేర్కొన్నారు. ఇల్లెందు ఏరియాలోని 21 ఇంక్లైన్ గని మూసివేతకు సిద్దమైతే గనిని మూసివేయకుండా కార్మికులను బదిలీ చేయకుండా నిలువరింప చేసింది తామేనని అన్నారు. జేకే ఉపరతలగని మూతపడకుండా ఆపి కార్మికులను ఇతరప్రాంతాలుక వెల్లకుండా ఆపింది సైతం తమ సంఘమేనన్నారు. కార్మికులకు బదిలీలు కాకుండా, పదోన్నతులు కల్పించడంలో, డిప్యూటేషన్‌లు పొడగించింది, కార్మికులకు క్వార్టర్ల కేటాయింపులో పారదర్శకతను చూపిస్తూ ఎటువంటి అవినీతకి తావులేకుండా తెబొగకాసం పోరాడిందన్నారు. కార్మికులకు 61 సంవత్సరాల వయోపరిమితి,



ఉచిత ఏసీ, కరెంట్, మహిళలకు ఉద్యోగ అవకాశం, లాభాల వాటా 32శాతం ఇప్పించామన్నారు. కార్మికుల హక్కులకై తెబొగకాసం రాజీలేని పోరాటాలను నిర్వహించిందని ఏరియా ఉపాధ్యక్షులు రంగనాథ్ అన్నారు. ఇల్లెందు ఏరియాలో కార్మికులకు ప్రొడక్షన్ గిఫ్ట్‌లు ఇప్పించడంలో, సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ కార్మికులకు ఫర్నిచర్, మినరల్ వాటర్ ప్లాంట్‌లను జేకేఓసీ, సీహెచ్‌పీ, కేవోసీలలో ఏర్పాటు చేయడంలో సంఘం ముందుండి పోరాడిందని అన్నారు. జేకే కార్మికవాడలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు మిషన్ భగీరథ నీటిని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. సీఈఆర్ క్లబ్‌ను ఆధునీకరించడంతో పాటు ఏసీను సైతం ఏర్పాటు చేయాలని ప్రపోజల్స్ పెట్టామన్నారు. 24, జేకే గ్రౌండ్‌లలో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం పోరాడుతూ కార్మికుల హక్కులను పరిరక్షిస్తున్న తెబొగకాసంను ఈ నెల 27న జరిగే సింగరేణి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కోటయ్య, గౌస్‌మియా, ప్రభాకర్, శేఖర్, రామారావు, రాజయ్య, కాంతారావు, వెంకటేశ్వర్లు, రవి పాల్గొన్నారు.

# హరిహర క్షేత్రంలో నిర్విరామంగా అన్నదాన కార్యక్రమం

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు పట్టణంలోని హరిహర క్షేత్రంలో అయ్యప్ప మాలధారుల కోసం ప్రారంభించిన అన్నదాన కార్యక్రమం 22రోజులుగా నిర్విరామంగా కొనసాగుతుందని ఆలయ ట్రస్ట్ ఛైర్మెన్ ఎల్.కృష్ణ అన్నారు. మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు. హరిహర క్షేత్రంలో అయ్యప్ప మాలధారులకు 41రోజుల పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రతి రోజు 400కు పైగా అయ్యప్ప మాలధారులు పాల్గొంటుండటం సంతోషంగా ఉందన్నారు. నిర్విఘ్నంగా కొనసాగుతున్న ఈ అన్నదాన కార్యక్రమానికి



భక్తులు, అయ్యప్పమాలధారులు తమవంతుగా విరాళాలను అందిస్తున్నారని ఇంకా 19రోజుల పాటు సాగే ఈ అన్నదాన కార్యక్రమంలో అయప్పమాలధారులు పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించాలని కోరారు. ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు తమకు తోచిన విధంగా విరాళాలను అందించి అయ్యప్పస్వామి కృపకు పాత్రులవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

*పాల్వంచ క్రైం, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:*

మండలంలోని కేశవాపురం గ్రామానికి చెందిన బండి శ్రీను అనే వ్యక్తి గత ఏడాది కాలంగా పక్షవాతం జబ్బుతో బాధపడుతున్నాడు. అప్పుడప్పుడు తనకు బ్రతకాలని లేదని, చనిపోవాలని అనిపిస్తుందని బాధపడూతుండేవాడని, అయితే సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో ఇంట్లోకి వచ్చిన తన భరనత ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగి కిందపడిపోయి ఉండటం చూసి తన ఇద్దరు కొడుకుల సాయంతో ఆస్పత్రికి తరలించామని భార్య బండి జానకమ్మ తెలిపింది. కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలించారు. చికిత్స చేయిస్తుండగా మంగళవారం తెల్లవారు జామున చనిపోయాడు. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో ఉంచి ఫిర్యాదు చేయగా హెచ్‌సీ కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

**మొగుళ్ళపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్తః**

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందిన సంఘటన మండలం లోని మొట్లపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. తోకల లక్ష్మయ్య ఆవు మేతమేసుకుంటు వెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ వైరు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఔదార్యం

**చిట్యాల, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

చల్లగరిగ గ్రామానికి చెందిన చర్లపల్లి రాజు గుండెపోటుతో మరణించాడు. రాజు దశదినకర్మ మంగళవారం నిర్వహించఆచరు. మృతుడు రాజు కుటుంబానికి అండగా నిలిచేందుకు తన సహచరులు 2001-2002బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు ఉపక్రమించారు. ఈమేరకు రూ.25వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ఏరుకొండ రాజేందర్, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, సదానందం, శ్రీనివాస్, రాజు, శ్రీధర్, శ్రీనివాస్, అశోక్, మహేష్, చిరంజీవి, సంతోష్, మృతుడి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## అభ్యసన సాధన అంశాలను పెంపొందించాలి

**గూడూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త**

తరగతుల వారీ అకడమిక్ సామ ర్థ్యాల ఆధారంగా అభ్యసన సాధన అంశాలు పెంపొం దించే విధంగా ఉపాధ్యాయులు భోధన చేయాలని గూడూరు నోడల్ హెచ్‌ఎం చీర భిక్షపతి కోరారు. సాంఘీకశాస్త్ర పాఠ్యాంశాలపై మంగళవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు ప్రతినిత్యం తరగతులకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ విద్యాసంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పెట్టుకొని విద్యార్థులను ఆ దిశగా తీర్చిదిద్దాలని కోరారు. పాఠ్యాంశాల బోధనలో టీచింగ్, లర్నింగ్ పద్దతులు విధిగా పాటించాలన్నారు.




## ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచాలి



*నేలకొండపల్లి, డిసెంబర్ 12 ప్రభాతవార్తః*

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉత్తీర్ణత శాతంను పెంచే విధంగా అధ్యాపకులు కృషి చేయాలని డిఐఇవో (జిల్లా ఇంటర్ విద్య అధికారి) కే.రవిబాబు వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. కళాశాల హాజరు, మార్కుల రిజిష్టర్‌లను ఆయన తనిఖీ చేసారు. ఈ సందర్బంగా కళాశాల అధ్యాపకులతో జరిగిన సమావేశంలో డిఐఇవో రవిబాబు మాట్లాడుతూ వచ్చే మార్చి నెలలో నిర్వహించే వార్షిక పరీక్షలలో విద్యార్దులు మంచి ఉత్తీర్ణతను సాధించి కళాశాల ప్రతిష్టను పెంచే విధంగా అధ్యాపకులు కృషి చేయాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ కళాశాలకు గైర్‌హాజర్ అయ్యే విద్యార్దుల పట్ల అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ద చూపాలని, వారి ఇళ్ళకు వెళ్ళి తల్లిదండ్రలకు కౌన్సిలింగ్ చేసి గైర్‌హాజర్ అయ్యే విద్యార్దులు తిరిగి కళాశాలకు వచ్చే విధంగా చేయాలని ఆయన చెప్పారు. ఆన్ జాబ్ ట్రైనింగ్ (ఒజేటి)లో ఉన్న ఇటి స్టడీడ్ విద్యార్దులు ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్, ఎంటి స్టడీడ్ విద్యార్దులు ఉన్న మోటార్ సర్వీస్ సెంటర్ కేంద్రాలను ఆయన సందర్శించి పరిశీలించారు. భవిష్యత్‌లో స్వయం ఉపాధికి ఒజేటి వృత్తి విద్యార్దులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఎస్.సత్యనారాయణశాస్త్రి, అధ్యాపకులు వై.సత్యనారాయణరెడ్డి, గురవయ్య, అమోస్, భరత్, ప్రమోదు, లక్ష్మణ్, భాస్కర్, రవి, శివ, ఏసోబు, కళ్యాణి, రోజా, బాలకృష్ణ, లక్ష్మీ, వెంకటనారాయణ, సోందు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి విజయోత్సవ మొక్కు చెల్లించిన పరికపల్లి

*కొణిజర్ల,డిసెంబర్12,ప్రభాతవార్త:*



ఖమ్మం జిల్లా నుండి కాంగ్రెస్ నాయకులు పొంగులేటి చెప్పినట్లు పది ఎమ్మెల్యే స్థానాలకు తొమ్మిది స్థానాల్లో ఎమ్మెల్యేలు విజయం సాధించడంతో పాటు ముగ్గురికి మంత్రి పదవులు లభించినందునకు గాను మండల పరిధిలో పెద్దమునగాల గ్రామ కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు జమలాపురం మొక్కు తీర్చుకోవడం కోసం సుమారు 75 కిలోమీటర్ల మేర పెద్దమునగాల గ్రామపంచాయతీ నుండి జమలాపురం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం వద్దకు సోమవారం నుండి మంగళవారం వరకు పాదయాత్ర చేస్తూ వెళ్లి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదైతే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి శీనన్న ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న 9నియోజకవర్గాలు గెలిపించారని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు మెచ్చే పాలన అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తనికెళ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేంద్రనాయుడు, పాపగంటి చిన్నబాబు, మరికంటి ఎల్లయ్య, కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఊటుకూరి రంజిత్, ప్రేమ్‌చంద్, దేగల కిరణ్, అర్జున్, తిరుపతిరావు, కావూరి శ్రీను, కటుకూరి నర్సింహారావు, పూనాటి బాబు, దొడ్డబాబు దుంపల కిషోర్, తప్పెట జక్కరి, తప్పెట యాకూబ్, పొంగులేటి అభిమానులు ఉన్నారు.

# సర్వం సిద్ధం



## నేటి నుండి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు ప్రారంభం

### -నేడు మత్స్యావతారంలో దర్శనమివ్వనున్న భద్రాద్రి రాముడు

### -రామభక్తులను కనువిందు చేయనున్న అధ్యయనోత్సవాలు

భద్రాచలం, ప్రభాతవార్త : దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నేటి నుండి జనవరి 02,2024 వరకు జరగనున్నాయి. ఇట్టి మహోత్సవాల సందర్భంగా శ్రీసీతారామ చంద్రస్వామి వారు దశవతారాలలో భాగంగా ప్రతి రోజు ఒక అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ తరుణంలో నేడు మత్స్యవతారంలో దర్శనమిచ్చి భక్తులను ఆశీర్వదించనున్నారు. నేటి నుండి జనవరి 02,2024వ తారీఖు వరకు భద్రాద్రి దేవస్థానంలో శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు, విలాసోత్సవాలు, పగల్పత్తురాపోత్సవాలు, విశ్వరూపసేవ తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. శ్రీస్వామి వారు నేడు మత్స్యావతారం, 14న కూర్మావతారం, 15న వరహావతారం, 16న నరసింహావతారం , 17న వామనావతారం, 18న పరుశురామవతారం, 19న శ్రీరామవతారం (నిజరూపఅవతారం), 20న బలరామవతారం, 21 శ్రీకృష్ణావతారాలలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. చివరి అవతారమైన కల్కి అవతారంలో ఈ నెల 30వ తేదిన దర్శనమివ్వనున్నారు. అదేవిధంగా డిశంబర్ 22,2023న శ్రీతిరుమంగైఆళ్వారులు పరమపదోత్సవము, సాయంత్రం నాలుగు గంటలకు శ్రీసీతారామచంద్రస్వామి వారు పవిత్ర గోదావరి నదిలో హంస వాహనంపై విహరించనున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని వైదిక కమిటీ తెప్పోత్సవంగా నామకరణం. అదేవిధంగా ముక్కోటి ఉత్సవాల్లో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఉత్తరద్వార దర్శనం 23వ తారీఖున ఉదయం శ్రీస్వామి వారి ఆలయ ఉత్తరద్వారం ద్వారా వేలాది మంది భక్తులకు దర్శనమివ్వనున్నారని వైదిక కమిటీ తెలియజేసింది.

**-మత్స్యావతార విశిష్టత**

శ్రీ మహా విష్ణువు ధరించిన అవతారాల వరుసలో మొట్టమొదటి అవతారం మత్స్యావతారం. ఈ అవతారానికి సంబంధించి రెండు గాధలు ఉన్నాయి. ఒకటి జ్ఞాన నిధులైన వేదాలను బ్రహ్మ దగ్గర నుండి అపహరించి, వాటిని సముద్ర అడుగులో దాచి ఉంచినప్పుడు బ్రహ్మకోరికపై మహావిష్ణువు సముద్రంలో దాగి ఉన్న సోమకాసురుని సంహరించడానికై మత్స్య అవతారం ధరించి మహావిష్ణువు సముద్రంలోపలికి వెళ్ళి అక్కడున్న రాక్షసుడిని సంహరించి వేదాలను తిరిగి బ్రహ్మకు అందిస్తాడు. రెండవది .. జలప్రళయం నుండి నావలో ఉన్న వైవస్వత మనువును, సప్త ఋషులను, సృష్టికి అవసరమైన విత్తనాలను, ఔషధాలను రక్షించాడు. వేదరక్షణ కొరకు మహావిష్ణువునే చేపగా మారి ధర్మాన్ని మనం రక్షిస్తే .. ధర్మం మనల్ని రక్షిస్తుందని సకల జనులకు తెలిసే విధంగా రాక్షసుడిని సంహరించి ధర్మాన్ని తిరిగి నిలబెట్టడం ద్వారా ఈ అవతారం యొక్క విశిష్టతను తెలియజేస్తుంది. చేప నీటిలో అతివేగంగా ఎలా ప్రయాణించి గమ్యం చేరుకుంటుందో మనిషి కూడా ధర్మరక్షణార్థం అదేవిధంగా స్పందించాలని దీని సారాంశం. మత్స్యావతారంలో ఉన్న రాముడిని దర్శించడం వలన కేతుగ్రహ బాధలు తొలగుతాయని పండితుల ఉవాచ.

**-భద్రాద్రిలో ముక్కోటి ఉత్సవాలకు సర్వం సిద్ధం**

భారతదేశంలోనే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ముక్కోటి ఉత్సవాలు అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. అటువంటి ఉత్సవాల నిర్వహణకు అవసరమైన పనులను దేవస్థానం అధికారులు ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలియజేశారు. ఇట్టి నిర్వహణకు సంబంధించిన టెండర్‌లను రూ.60,09,111 గుత్తేదారులు పాడుకుని పనులను పూర్తి చేశారు. అయితే ముక్కోటి ఉత్సవాల్లో అతి ప్రాముఖ్యమైన తెప్పోత్సవం, వైకుంఠ ఏకాదశి ఉత్తరద్వార దర్శనం ఏర్పాట్లు పూర్తి కావాల్సి ఉన్నాయి. దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎల్.రమాదేవి సమక్షంలో దేవస్థాన అధికారులు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసి గత నెల రోజుల నుండి యుద్ధప్రాతిపదికన పనులను చేపట్టారు. ఇందులో భాగంగా భద్రాచలం రామాలయ పరిసర ప్రాంతాలలోను, కరకట్ట ప్రాంతంలోను, గౌతమినది తీరం నందు పేరుకుపోయిన చెత్త, చెదారాలను తొలగిస్తూ సర్వాంగ సుదరంగా అలంకరించడం జరిగింది. అదేవిధంగా వేలాదిసంఖ్యలో రాబోయే భక్తులను దృష్టిలో పెట్టుకుని డిశంబర్ 23వ తారీఖున జరగబోయే వైకుంఠ ఉత్తరద్వార దర్శనం కొరకు భక్తులకు ఆన్‌లైన్‌లలో టిక్కెట్లును అందుబాటులో ఉంచారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సకల ఏర్పాట్లను కలగచేసినట్లు దేవస్థానం అధికారులు తెలియజేస్తున్నారు. భద్రాద్రికి విచ్చేయు భక్తులకు స్వాగతం పలుకుతూ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన స్వాగతద్వారాలను రామాలయ పరిసర ప్రాంతాలను, రామాలయంను విద్యుత్‌కాంతులతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.



## గ్రామీణ తపాలా ఉద్యోగుల వేతన సవరణ చేయాలి

### -నిరవధిక సమ్మె బాట పట్టిన గ్రామీణ తపాలా ఉద్యోగులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న తపాలా శాఖ ఉద్యోగులకు కనీస వేతనాలు చెల్లించాలని, వేతన సవరణ చేయాలని గ్రామీణ తపాలా శాఖ ఉద్యోగసంఘాలైన ఏఐజీడీఎస్‌యూ, ఎన్‌యూజీడీఎస్ నాయకులు సీ.హెచ్.విద్యాసాగర్, ఎస్వీ కోటరెడ్డిలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలిండియా తపాలా జేఏసీ పిలుపు మేరకు దుమ్ముగూడెం మండలంలో పనిచేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు మంగళవారం నుండి నిరవధిక సమ్మె బాట పట్టారు. దుమ్ముగూడెం బ్రాంచ్ పోస్టాఫీసు కార్యాలయం ముందు తపాలా శాఖ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. దేశవ్యాప్తంగా 3.6లక్షల మంది తపాలా ఉద్యోగులు మంగళవారం నుండి నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నారని, ఆలిండియా తపాలా జేఏసీ పిలుపు మేరకు సమ్మెలో పాల్గొనడంతో అన్ని మండలంలోని తపాలా సేవలు పూర్తిగా నిలిచిపోయాయని వారు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే తపాలా ఉద్యోగుల న్యాయమైన కోరికలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న బీపీఎంలు, ఏబీపీఎంలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


వార్త

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను. అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా :
తిరుమలాయపాలెం,
కూసుమంచి,
వేంసూరు,
ఏన్కూరు

సంప్రదించాల్సిన చిరునామా

జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364


# కనీస వేతనాలు అమలు చేయాలి

### -ఖమ్మం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌కి ఐఎఫ్‌టియు వినతిపత్రం



ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త: ఖమ్మం నగర కార్పొరేషన్ సంస్థలు పెరిగిన జనాభాకు అనుగుణంగా డివిజన్‌లలో కార్మికుల సంఖ్యను పెంచాలని ఐఎఫ్‌టియు నగర కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ డిప్యూటీ కమీషనర్‌కి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు నగర అధ్యక్షులు కంకణాల శ్రీనివాస్, నగర కార్యదర్శి కోయాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో 35 డివిజన్‌లో డైలీ కార్మికులు 70 మంది, 25 డివిజన్‌లో 50 మంది కార్మికులు, మెయిన్ రోడ్ కాంట్రాక్టర్ శివ సత్యనారాయణ మూర్తి 25 మంది పార్కులు కొద్దిమంది పనిచేస్తున్నారు. వీరికి కనీస వేతనాల చట్ట ప్రకారం వేతనాలు ఇవ్వటం లేదని, 30 రోజులు చేపించుకొని రూ.10వేలు ఇస్తున్నారు తప్ప పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం లేదని, అదేకాకుండా శ్రమ చేస్తున్న కార్మికులకు ఆదివారాలు సెలవులు లేకుండా రెండు వారాలు మాత్రం నెలలో సెలవలిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారని వారు ఆరోపించారు. మున్సిపల్ అధికారులు కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యాంగా కార్మికులను పని భారముతో ఎండకు ఎండుతూ, వానక తడుస్తూ, చలికి వణుకుతూ పట్టణాలు పరిశుభ్రం చేస్తుంటే ఇదే పని చేసే తోటి కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తుంటే వారికి మాత్రం రూ.15,600 ఇస్తూ అదే పని చేస్తున్న డైలీ వేజ్ పేరిట పనిచేస్తున్న కార్మికులకు మాత్రం రూ.10వేలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని వారు ఆరోపించారు. ఒకవైపు పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచవలసని అధికారులు ఇష్టారాజ్యాంగా కాంట్రాక్టర్లకు కార్మికుల శ్రమ దోపిడీ చేస్తుంటే కనీస వేతనాల చట్టాన్ని కూడా అమలు చేయకపోతుంటే పట్టించుకునే నాథుడే లేడని వారు ఆరోపించారు. కావున మున్సిపల్ కార్పొరేషన్‌లో డైలీ వేజ్ వ్యవస్థను రద్దు చేసి, తోటి కాంట్రాక్ట్ కార్మికులకు కల్పించిన సౌకర్యాలను ఈ కార్మికులకు కూడా కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు జెట్టి గురవయ్య, దున్న గురవయ్య, కిన్నెర నారాయణ, కరీం, గద్ద వెంకన్న, పార్దు, బాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా దొంగ అరెస్టు

**-15 తులాలు బంగారం ఒక ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్ స్వాధీనం**

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



సోమవారం అంతర్ జిల్లా దొంగను అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ నాగరాజురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .. నెలరోజుల క్రితం భూపాలపల్లికి చెందిన దురిశెట్టి స్వామి నిరంజన్ అనే దొంగ మరి కొంత మంది వ్యక్తుల సహాయంతో భద్రాచలంలోని గోల్డుస్మిత్ కాలనీకి చెందిన ఉండు మాధవరావు అనే వ్యక్తి యొక్క ఇంట్లోకి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించి బీరువా పగులగొట్టి దానిలో ఏమి దొరక్కపోతే ఇంటి ముందు నిలిపి ఉంచిన హోండా షైన్ బండిని దొంగలించాడు. ఇట్టి ఫిర్యాదుపై కేసు నమోదు చచేసి దర్యాప్తులో భాగంగా నవంబర్ 20న ఈ దొంగతనంకి పాల్పడిన ముగ్గురు వ్యక్తులు మైపా నవీన్, పూజారి సూర్య ప్రకాష్, సాయి తేజను వారి దగ్గర నుండి హోండా షైన్ మోటార్ సైకిల్ని స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేయడం జరిగింది. తిరిగి ఇట్టి కేసులో మొదటి ముద్దాయి అయిన దురిశెట్టి స్వామి నిరంజన్ మంగళవారం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీ చేస్తుండగా సారపాక వైపు నుండి భద్రాచలంకు దొంగ మోటార్ సైకిల్పై వస్తుండగా పట్టుకుని విచారించగా, ఇట్టి వ్యక్తి ఇంతకుముందు పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చాడని, తరువాత కూడా దొంగతనాలు చేశాడు. ఈ కేసుతో పాటు మణుగూరు, గోదావరిఖనిలో కూడా దొంగతనాలు చేసి ఆ దొంగతనం చేసిన బంగారాన్ని అతని స్నేహితుడు అయినా సాయితేజకి ఇచ్చి గుర్తు తెలియని వ్యక్తులు అమ్ముకొని రమ్మని చెబుదామని వెళ్తుండగా పట్టుకోవడం జరిగింది. అతని నుండి రెండు ప్రాంతాలలో దొంగిలించిన 15 తులాలు బంగారు వస్తువులు, ఒక ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్ను స్వాధీన పరుచుకొని, అరెస్ట్ చేసి రిమాండ్కి పంపించడం జరిగింది.



## గడియారం గుర్తుకు ఓటేయండి: ఐఎన్టీయూసీ

**కొత్తగూడెం, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:**

ఆగమవుతున్నటువంటి సింగరేణిని రక్షించడం కోసం అణిచివేయబడు తున్నటువంటి కార్మికుల హక్కుల కోసం, కార్మికుల బంగారు భవిష్యత్తు కోసం ఐఎన్టీయూసీ గడియారం గుర్తుకి ఓటు వేయాలని ఐఎన్టీయూసీ పీవీకే5 గనిలో బ్రాంచి ప్రెసిడెంట్ ఆల్బర్ట్ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఐఎన్టీయూసీ విధివిధానాలకు ఆకర్షితులై అధిక సంఖ్యలో కార్మికలు, ఐఎన్టీయూసీ కండువా కప్పుకోవడం జరిగింది. కారుణ్య నియామ కాలు సులభతరం చేస్తామని, పెర్క్పై ఇన్కం ట్యాక్స్ యాజమాన్యంచే కట్టిస్తామని అన్నారు. డాక్టర్ శంకర్ నాయక్, త్యాగరా జన్, మంతెన బాలకృష్ణ, అశోక్, రుశ్వేశ్వరరావు, శంకర్, బిక్షపతి, జీకేవోసీ పిట్ సెక్రటరీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మహిళ జాడ కొరకు పోలీసుల అన్వేషణ

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణం లంబానీ 3వ లైన్కు చెందిన చల్లా విజయలక్ష్మి అనే 31 సంవత్సరాలు కలిగిన మహిళ గత రెండు రోజుల క్రితం తన భర్త ఇంటి నుండి బయలుదేరి పనికి వెళ్ళగానే తన కూతురిని సారపాకలోని తమ తల్లిదండ్రులకు అప్పజెప్పి ఇంటికి వెళ్తున్న అని, ఇంటికి వెళ్ళక బట్టలు తీసుకుని ఏటో వెళ్ళిపోయిందని విజయలక్ష్మి తల్లిదండ్రులు సోమవారం భద్రాచలం పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు టౌన్ ఎస్సై పీ.వీ.ఎన్.రావు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

## పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారిని దర్శించుకున్న పాయం

**-ఘన స్వాగతం పలికిన గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో కొలువైయున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి ఆలయాన్ని మంగళవారం పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సందర్శించారు. ఆయనను గ్రామ ప్రధాన కూడలి నందు పూలతో ఘనంగా స్వాగతం పలికారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కాలినడకన స్వామివారి ఆలయానికి చేరుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకునికి పీహెచ్డీ అవార్డ్

**భద్రాచలం ప్రభాతవార్త:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం నందు కామర్స్ డిపార్ట్మెంట్ హెచ్ఓడిగా విధులు నిర్వహిస్తున్న సూదిరెడ్డి నరేందర్ రెడ్డికి కాకతీయ యూనివర్సిటీ పీహెచ్డీని అవార్డ్ చేసింది. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండర్ బిజినేస్ మేనేజ్మెంట్కు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ డీ.సక్రీయా పర్యవేక్షణలో రోల్ ఆఫ్ ఐఆర్డిఏఐ రెగ్యులేటింగ్ హెల్త్ ఇన్సూరెన్స్ ఇండియా ఏ స్టడీ అనే అంశంపై పరిశోధన గాను సూదిరెడ్డి నరేందర్ రెడ్డికి డాక్టరేట్ ఇవ్వడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ మిల్టన్, వైస్ ప్రిన్సిపాల్ డి.భద్రయ్య, అకడిమిక్ కోఆర్డినేటర్ డి.వీరన్న, అధ్యాపకులు ఎస్.శ్యాం ప్రసాద్, కామేశ్వరారావు, శ్రీణు, రమేష్ అభినందనలు తెలియజేశారు. పర్యవేక్షకులు డి.సక్రీయకి నరేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్నారు.

## ప్రాజెక్టుల నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ ఆదేశాలు**

**ఖమ్మం,డిసెంబర్ 12, ప్రభాతవార్త :**

జిల్లాలో వివిధ ప్రాజెక్టుల నిర్మాణానికి చేపడుతున్న భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ రహదారులు, ఇరిగేషన్, మూడవ రైల్వేలైన్ భూసేకరణ, పనుల పురోగతిపై కలెక్టర్, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. ఇంకా పూర్తి చేయవలసిన పనులు, పరిహారం చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూసేకరణ, కెనాల్ పనులు, రైతులకు పరిహారం చెల్లింపులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మూడవ రైల్వేలైన్ భూసేకరణ, రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జిల నిర్మాణంకు త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీకి సంబంధించి రేజర్ల, కిష్టారం, ఎర్రగుంట గ్రామాలలో భూసేకరణ పూర్తి చేసి సింగరేణి సంస్థకు అప్పగించాలన్నారు. పెండింగ్ భూసేకరణ నోటిఫికేషన్ అవార్డు, పరిహారం చెల్లింపు ప్రక్రియకు చర్యలు చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఖమ్మం, కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు జి. గణేష్, యస్. అశోక్ చక్రవర్తి, ఖమ్మం జాతీయ రహదారుల శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జి. దుర్గాప్రసాద్, సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. శ్రీనివా సులు, రైల్వే శాఖ డి ప్యూటీ సీ.ఈ. నాయు డు, రహదారులు, భవనాల శాఖ ఇ.ఇ. శ్యాం ప్రసాద్, నేషనల్ హైవేస్ ఇ.ఇ. యుగందర్, సింగరేణి జనరల్ మేనేజర్ సాలెంరాజు, తహాశీల్దార్లు, భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ బి. రంజిత్ కుమార్, నేషనలన హైవేస్, ఇర్రిగేషన్ ఉన్నారు.

## మహాలక్ష్మి పథకం మహిళలకు వరం లాంటిది జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం, డిసెంబర్ 12, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు వరం లాంటిదని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. మంగళవారం టిటిడిసి లో మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలపై స్వయం సహాయక సంఘ సభ్యులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలను కేంద్ర బిందువుగా చేసుకొని మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మహిళలు వంటింటికి పరిమితం కాకుండా, సమాజంలో, ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యం కావాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో స్వయం సహాయక సంఘాల పాత్ర కీలకమని ఆయన అన్నారు. వయస్సు, ఆర్థిక తేడాలు లేకుండా మహిళలందరూ ఉచితంగా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ప్రయాణం చేయవచ్చన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలి, విద్యావంతులు కావాలనే ప్రభుత్వ సంకల్పమని ఆయన తెలిపారు. మహిళల లేబర్ ఫోర్స్ రోజు రోజుకు తగ్గుతుందని, పది సంవత్సరాల క్రితం 40 శాతం ఉంటే, ఇప్పుడు 21 శాతానికి చేరుకుందని ఆయన తెలిపారు. మహాలక్ష్మి పథకం మహిళల లేబర్ ఫోర్స్ పెరుగుతుందని, దీనితోనే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. చేయూత క్రింద ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల రూపాయల నుండి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద 10 లక్షల రూపాయలకు పెంచినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని టి హబ్ లో 115 రకాల పరీక్షలు చేపడుతున్నటులన, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లే దవాఖానల్లో నయూనాలు సేకరించి, జిల్లా కేంద్రంలోని టి హబ్ కు పంపుతారని, పరీక్షల రిపోర్టులు ఫోన్లకు వస్తాయని ఆయన అన్నారు. వైద్య రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలపై హర్షం వ్యక్తం చేస్తూ, తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో విద్యాచందన, ఆర్టీసీ ఆర్ఎం సిహెచ్. వెంకన్న, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి మాలతి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని, డీఆర్డీఏ ఏపీఎం, డిపిఎం, ఏసీ లు, సభ్యులు తరితరులు పాల్గొన్నారు.

## సమ సమాజ స్థాపనే మానవ హక్కుల ముఖ్య ఉద్దేశ్యం

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:**

మంగళవారం స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ నందు భద్రాచలం జ్యూడిషల్ న్యాయమూర్తి మానవ హక్కుల దినోత్సవం నవంబర్ 9 సందర్భంగా అవగాహన సదస్సు లీగల్ సర్వీసెస్ సంస్థ ద్వారా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జి ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సమ సమాజ స్థాపనే మానవ హక్కుల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి మనిషి హక్కులు, విధులు తెలుసుకొని బాధ్యతగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసెక్యూటర్, సీనియర్ న్యాయవాదులు పి.తిరుమలరావు, పి.నాగరాజు, లలిత, కళాశాల ప్రిన్సిపాల్ జార్జ్ మిల్టన్, మిగతా అధ్యాపకులు పాల్గొన్నారు.

## అమావాస్య అన్నదానం

**కొత్తగూడెం, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:**

అమావాస్య అన్నదాన సందర్భంగా బస్టాండ్ ఎదురుగా వ్యాపారస్తులతో ఏర్పాటు చేసిన సందర్భంలో డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి శంకర్బాబు, కంభంపాటి రమేష్, గునిపాటి ఆనంద్, మిటమటపల్లి పాండురంగారావు, ఆబీద్, కొదుమూరి శ్రీనివాసరావు, మొరిశెట్టి భవానీ ప్రసాద్, వెంకటేశ్వరరావు, నరేంద్రుల సుదర్శన్, అయితా ప్రకాస్, బోగా రవి తదితరులు పాల్గొన్నారు. ప్రతీ అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని అన్నారు.

## తపాల ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మె

**పాల్వంచ, డిసెంబర్ 12 - ప్రభాతవార్త:**

దేశవ్యాప్తంగా మూడు లక్షల మంది గ్రామీణ తపాలా ఉద్యోగులు మంగళవారం నుంచి నిరవదిక సమ్మెలో పాల్గొంటున్నారు. ఏఐజీడీఎస్యూ, ఎన్యూజీడీఎస్ యూనియన్లు, పీజేసీడీ ఏర్పడి తమరి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవదిక సమ్మెలో కొనసాగుతున్నారు. ఇందులో భాగంగా పాల్వంచ మండలంలోని 27 బ్రాంచి పోస్టాఫీస్లోని సిబ్బంది సమ్మెలో కొనసాగుతున్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో పోస్టల్ సేవలు స్తంభించాయి. ఈ కార్యక్రమంలో బండి ఎల్లారావు, పాలాది చంద్రశేఖర్, నక్క శ్రీను, రోహిత్ , సిద్దయ్య, శేఖర్, మంజు తదితరులు పాల్గొన్నారు.